కర్నూలు | నంద్యాల వార్త

8 డిసెంబరు 2022 గురువారం పేజీలు 4

# ప్రజలకు మరింత చేరువైన ప్రభుత్వం - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత మూడున్నర సంవత్సరాలుగా వివిధ సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువయ్యారని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాతపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారు పొందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. కులమతాలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. గ్రామంలోని ఆయా వీధుల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పథకాలకు అర్హులై ఉండి పొందనివారు ఎవరైనా ఉన్నారా అని ఆయన విచారించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శివరామయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు ఎస్. జనార్ధన్ రెడ్డి, ఎంపిటిసి బెడదల రామేశ్వరరెడ్డి, పాతపాడు గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు బెడదల శివశంకర్‌రెడ్డి, బెడదల సత్యంరెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, బెడదల రామచంద్రారెడ్డి, బెడదల నారాయణరెడ్డి, మూల రంగస్వామి గౌడ్, మూల చిన్నస్వామి గౌడ్, హోటల్ సుబ్బారెడ్డి, మూల గోపాల్ గౌడ్, బోయ మహేష్, జోలాపురం ప్రసాద్, దళిత ఈశ్వరయ్య, నక్క బాలన్న, చింతమాను మద్దిలేటి, రామ చంద్రుడు, బాబు, మండలస్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటరీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గార్గేయపురం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ..

**: కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు**



**కర్నూలురూరల్, డిసెంబర్7, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని గార్గేయపురం గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక, సిబ్బంది హాజరుపట్టిక, ఉద్యోగుల మూమెంట్ రిజిస్టర్ తదితర రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పీఎం గ్రామీణ్‌కు సంబంధించి ఎంతమేరకు రిజిస్ట్రేషన్లు జరిగాయని సచివాలయ సిబ్బందిని అడుగగా 22 మంజూరయ్యాయని వాటిలో 18 రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని వాటిలో 16కు జియో ట్యాగింగ్‌లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్‌కు అడ్మిన్ సెక్రటరీ పురుషోత్తం వివరించారు. వ్యవసాయానికి సంబంధించి ఈక్రాఫ్ బుకింగ్ చేసుకున్న ప్రతిఒక్కరికి ఫిజికల్ అక్‌నాల్డ్జిమెంట్ వలంటరీచేత అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నాటికి పంపిణీచేసిన అక్‌నాల్డ్జిమెంట్లను ఆన్‌లైన్ నందు నమోదుచేసేందుకు వ్యవసాయ సహాయకులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గార్గేయపురం పంచాయతీ సెక్రటరీ పురుషోత్తం, సచివాలయ సిబ్బంది, వలంటరీలు, గార్గేయపురం వైసీపీ నాయకులు ఆర్.ఏసేపు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలన్న్నీసీలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాసులు**

**కర్నూలు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** స్త్రీల రక్షణ కొరకు ఉన్న చట్టాలను స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి గాయత్రి ఎస్టేట్ వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల పై హింస, వివక్ష, వ్యతిరేకతను నిర్మూలించే జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ వర్కర్లు తెలుగు తల్లి వేషధారణ, రక్షకబటుల వేషధారణలు సందర్శకులను ఆకర్షించాయి. మహిళలపై హింస వద్దు-సురక్షిత సమంజసం అనే బ్యానర్ పైన అతిధులు ప్రజలు సంతకాలు చేశారు. గాయత్రి ఎస్టేట్ దగ్గర వెళ్లిన ర్యాలీ మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం హాజరైన జడ్జి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం ఆదేశాల మేరకు నవంబరు 25 నుండి డిసెంబర్ 10 వరకు మహిళల పై హింస, వివక్ష, వ్యతిరేకతను నిర్మూలించే అవగాహన కార్యక్రమలు జిల్లాలో పాటు మండలాల్లో కూడ నిర్వహించుకుంటున్నాం అన్నారు. స్త్రీలకు ఏ లాంటి ఆటంకము కలిగిన న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఐసిడిఎస్ పిడి కుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు మండల మరియు గ్రామస్థాయిలో కూడా నిర్వహించుకుంటున్నామని అన్నారు. పాఠశాలలో మరియు కళాశాలలో కూడ అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటున్నామని. మండలాల్లో జరిగే ఈ కార్యక్రమంలో ప్రబుత్వానికి సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లు, బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల భద్రత, సైబర్ నేరాలపై మహిళలు మరియు బాలికలకు అవగాహన, మహిళలు మరియు పిల్లలకు పోషకాహారంపై అవగాహన, మహిళల ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు మండల అధికారులతో మరియు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో ఐసిడిఎస్ పిడి కుమారి, డాక్టర్ మాధవి శ్యామల, జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి, కార్మిక శాఖ డి సి ఎల్ వెంకటేశ్వర్లు, సిడిపిఓలు, అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు, ఎన్.సి.సి. క్యాడేట్స్, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన జగన్



**- సకాలంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు ఇవ్వలేని నువ్వు పరిపాలన ఏమిచేస్తావు? : మాజీ ఎమ్మెల్యే భూమా**

**నంద్యాల, డిసెంబరు 7, ప్రభాతవార్త:** గత మూడున్నర సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలపై పెనుభారం మోపి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత జగన్‌రెడ్డిదే అంటూ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం అదిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని పట్టణంలోని తోటలైన్‌లో నిర్వహించారు. ఎన్ఎండి ఫిరోజ్ కార్యక్రమానికి హాజరయ్యారు. తోటలైన్ ప్రజలు టిడిపి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయలకు సకాలంలో నెలలో మొదటి తేదిన ఏనాడు జీతాలు, పెన్షన్లు ఇవ్వని నువ్వు పరిపాలన ఏవిధంగా చేస్తావం టూ ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలను మోసం దగా చేశావంటూ పేర్కొన్నారు. విద్యుత్‌చార్జీలు, ఆర్టీసి, నిత్యావసర ధరలు మూడురెట్లు పెంచి సామాన్యుని జీవనం దుర్భరం చేశారన్నారు. ఇంటిపన్ను, నీటిపన్ను, కొళాయి పన్ను, ఆస్తిపన్ను పెంచి పట్టణ ప్రజలకు చుక్కలు చూపుతున్నారన్నారు. మద్యపానం నిషేదమని బూటకపు మాటలు చెప్పి విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతున్నారని తెలిపారు. ప్రజలను నిలువునా ముంచిన జగన్ సర్కార్‌ను తరిమే రోజులు దగ్గరపడ్డాయని 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రావడానికి ప్రతికా ర్యకర్త, నాయకులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మస్తాన్, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, మంచాల భాస్కర్‌రెడ్డి, అదినారాయణ, ప్రసాద్, కౌన్సిలర్ మాబువలితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయా.. మాపై చూపు నీ దయా..!

**- త్రిమూర్తి రూపం.. దత్తాత్రేయ అవతారం..**
**- దత్తాత్రేయ జయంతి.. నేడు మార్గశిర పూర్ణిమ..**



**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త:** శ్రీమహావిష్ణువు 21 అవతారాల్లో దత్తావతారం ఆదోవదని భాగవత పురాణం చెబుతోంది.. దత్తరూపం ఆసామాన్యమైనది.. త్రిమూర్తుల లక్షణాలు, త్రిమూర్తుల తత్వాలు మూర్తీభవించి ఆవిర్భవించినదే దత్తావతారం.. మార్గశిర శుద్ధ పూర్ణిమ నాడు అత్రి, అనసూయ దంపతులకు త్రిమూర్తుల వరప్రభావం వల్ల దత్తుడు జన్మించాడు.. దత్తం అంటే సర్వం ఇచ్చినవాడని, అత్రి కుమారుడు కావడంతో ఆత్రేయుడు అయినట్లు పురాణాలు తెలుపుతున్నాయి.. దత్తాత్రేయుడు ఉపనయనం అయిన తరువాత అరణ్యానికి వెళ్లి తపస్సు ద్వారా పరిపూర్ణమైన జ్ఞాన సముపార్జన చేసాడు.. ఇరవై నలుగురిని తన గురువులుగా భావించి సేవించాడు.. కార్తవీర్యుడు, పరుశురాముడు, యదువు, అలర్కుడు, ప్రహ్లాదుడు వంటి పలువురి లోక ప్రసిద్ధులకు ఆధ్యాత్మిక విద్య బోధించాడు.. అవదూత గీత, జీవన్ముక్త గీత, అవదూతపనిషత్తు మొదలైన గ్రంథాలను రచించాడు.. దత్తాత్రేయ రూపం మూడు శిరస్సులతో ఆరు భుజములతో, ఆయుధాలతో,, నాలుగు కుక్కలతో, ఆవుతో ఉన్నట్లు చిత్రించబడి ఉంటుంది.. వీటికి గల అర్థాలను పరిశీలిస్తే మూడు శిరస్సులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, అలాగే సృష్టి, స్థితి, లయములు..అంతేకాక ఓంకారంలోని అ, ఉ, మ లు త్రిమూర్త్యాత్మక పరబ్రహ్మము, నాలుగు కుక్కలు నాలుగు వేదాలు, దత్తమూర్తి సకల వేద విజ్ఞానమును అధిగమించిన జ్ఞానసాగరుడు.. ఆవు మనసే మాయాశక్తి, సంకల్ప, వికల్పములకు, సుఖ దు:ఖములకు కారణమైన మాయకు యోగ బలముచే శ్రీదత్తమూర్తి కామదేనువుగా మార్చాడు.. అందువల్లనే ఈయనను పూజించిన సకల దేవతార్చన చేసే అవకాశం లభిస్తుందని ఇతిహాస పురాణాల్లో స్పష్టంగా తెలిపారు.. అంతేకాదు.. ఈయన గొప్ప అవదూత, మహా జ్ఞాని, చిరంజీవి, యుగయుగాలకు ఆయన ఆదర్శమూర్తి లోకగురువైనాడు.. ప్రాపంచక విషయాలను వదిలి ఏకాంతవాసం చేసాడు..జాతి శ్రేయస్సు కోసం జ్ఞానబోధ చేసాడు.. దత్తాత్రేయుడు ఆదిగురువైన పంబ్రహ్మ స్వరూపుడు.. శిష్యకోటి హృదయాల్లో అఖండ జ్ఞానదీపం వెలిగించిన వైరాగ్యరూప విలక్షణ మూర్తి.. ఆయన బోధలు లోక కళ్యాణ కారకాలు..భూమి నుంచి సహనశీలత, గాలినుంచి స్వేచ్ఛ, ఆకాశం నుండి నిస్సంగత్వం నేర్చుకోవాలని ఉద్భోదించిన మార్గనిర్దేశకుడు.. అగ్ని నుంచి నిర్మలత్వాన్ని, సముద్రం నుంచి గాంభీర్యాన్ని, కపోతాల నుంచి నిర్మోహత్వాన్ని గ్రహించాలన్నాడు.. అందుకే దత్తాత్రేయస్వామికి ప్రత్యేక యోగా సిద్ధి సాధ్యం.. దత్తాత్రేయుడు సతీ మదాలస ముద్దుల పట్టి అలర్కుడికి యోగ విద్య నేర్పాడు.. ఓంకారోపాసనా విధానాన్ని ప్రబోధించాడు.. పరుశురాముడికి శ్రీవిద్యను, ప్రహ్లాదుడికి ఆత్మజ్ఞాన రహస్యాన్ని ప్రసాదించడు.. త్రిమూర్తుల అనుగ్రహ అవతారం కావడంతో, దత్తుడి రూపం మూడు శిరస్సులతో సందేశాత్మకంగా ప్రకాశిస్తోంది..ముఖ్యంగా దత్తుడు పదహారు అంశాలు కలవాడని దత్తపురాణం చెబుతోంది.. మత్స్యపురాణం, స్మృతి కౌస్తుభంలో దత్తచరితం విస్తృతంగా ఉంది..ఈ మార్గశిర పూర్ణిమ నాడు కొన్ని ప్రాంతాల్లో చంద్రపూజ చేస్తారని నీలమత పురాణం వివరిస్తోంది. ఈ రోజున ఆగ్నేయ పురాణ గ్రంథం దానం చేస్తే సతతం మేలు కలుగుతుందని పురాణోక్తి.. కొన్ని ప్రాంతాల్లో ఈ పౌర్ణమి కోర్ల పూర్ణమిగా ప్రసిద్ధి చెందింది.. దత్తాత్రేయుని భక్తితో పూజించి తరించిన వారికి సమస్త పాపములు నశిస్తాయి.. దీనిలో సందేహం లేదని దత్త హృదయంలో చెప్పబడింది.. దత్తాత్రేయుడు కేవలం స్మరణ మాత్ర సంతుష్టుడు తీవ్రమైన పూజాధికాలు చేయకపోయినా పవిత్ర భావనతో, భక్తితో దత్తా, దత్తా అని స్మరిస్తే చాలు.. ఏదో ఒక రూపంలో వచ్చి రక్షించి కోరిన కోర్కెలు తీర్చుతాడని భక్తుల నమ్మకం అని ప్రముఖ పండితులు వివరిస్తున్నారు.

# ఎన్‌హెచ్ 340సి భూముల ధరలు నిర్ధారించండి

**- భూసేకరణ పూర్తిచేయండి - కలెక్టరు**



**నంద్యాల, డిసెంబరు 7, ప్రభాతవార్త:** జాతీయ రహదారి 340సికి, 167కె కు సంబంధించి భూములకు మార్కెట్ ధర నిర్ధారించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, సంబంధిత అర్డీఓలను, తహశీల్దార్‌లను అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని జేసి నిశాంతితో కలిసి డిఆర్వో పుల్లయ్యతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సంబంధించి 224 హెక్టార్లలో భూసేకరణ పూర్తి అయిన ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా మండలాల్లోని భూములకు మార్కెట్ ధర నిర్ధారించి నివేదిక ఇవ్వాలని ఆత్మకూరు ఆర్డీఓ దాసును అదేశించారు. 167కెకు సంబంధించి నంద్యాల, బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు కొత్తపల్లె మండలాల్లో ఉన్న 220 హెక్టార్లలో అలైన్‌మెంటు మార్పులు, పెగ్‌మార్కు చేసిన మార్కులు పరిశీలించాలని కలెక్టరు అదేశించారు. జేసి నిశాంతి మాట్లాడుతూ జాతీయ రహదారి 340కి సంబంధించి భూముల విలువ నిర్ధారించి ఈనెల 13లోపల నివేదిక ఇవ్వాలన్నారు. జూపాడుబంగ్లా మండలం బన్నూరులో అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను నిబందనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, భూములను స్వాధీనం చేసుకోవాలని జూపాడు బంగ్లా మండల తహాశీల్దార్‌ను అదేశించారు. ఇళ్ళ పట్టాలకు అవసరమైన భూములు, రైల్వే, అర్అండ్‌బి ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులు త్వరతగతిన పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఆర్డీఓలు శ్రీనివాసులు, ఎం దాసు, జాతీయరహదరి ప్రాజెక్టు డైరెక్టరు బలరామకృష్ణయ్య, సైట్ ఇంజనీరు రామ్‌కుమార్, జాతీయరహదారి తహాశీల్దార్ గుర్రప్పశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి - సురక్షితంగా గమ్యం చేరండి

**- అజాగ్రత డ్రైవింగ్‌తో విలువైన ప్రాణాలకు ముప్పు**
**- డ్రైవింగ్‌లో ఓవర్‌టెక్ చేయడం ప్రమాదాలు**




**నంద్యాల క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:** నిర్లక్ష్యం, అజాగ్రత్తతో వాహనాలు నడిపి నిండైన మీ ప్రాణాలకు ముప్పుతెచ్చుకోవద్దని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నిజన్మలకన్నా మానవజన్మ ఎంతో విలువైందని కొద్దిపాటి నిర్లక్ష్యం చేసినా వారికి తీరని శోకాన్ని మిగిలిస్తుంది. ప్రమాదంలో మరణించడం, గాయపడడం, అంగవికలాంగులు అవ్వడం దురదృష్టకరం. మనం కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే మన ప్రాణాలు, ఎదుటివారి ప్రాణాలు కాపాడగలుగుతామని తెలిపారు. రోడ్డుభద్రత ప్రమాణాల ముఖ్యవుద్దేశ్యమన్నారు. ఎంవి మోటార్ వెహికల్ చట్టాన్ని కఠినంగా అమలుచేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. జిల్లాలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి నివారణకు చర్యలు అనగా స్పీడ్ బ్రెకర్లు, స్టాపర్స్‌బోర్డు, రేడియం సిగ్నల్స్ ఏర్పాటుచేసి చర్యలు తీసుకోవడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ఈసంవత్సరం 603 రోడ్డు ప్రమాదాలతో గాయాలు, 265 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. 13 తీవ్రమైన గాయాలతో ప్రాణాలతో బయటపడగా 703 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు...ప్రమాదానికి ముఖ్య కారణాలు ర్యాస్ డ్రైవింగ్, ఓవర్‌స్పీడ్, మద్యంసేవించి డ్రైవింగ్ ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. డ్రైవింగ్‌లో చిన్నచిన్న పొరపాట్లు పెద్ద పెద్ద తప్పిదాలకు దారితీస్తుంటాయి. వాహనాలు నడిపే సమయంలో మనతప్పిదం లేకపోయినప్పటికి అవుతలివారి తప్పిదాలకు ప్రమాదాలు జరగవచ్చు. డ్రైవింగ్‌చేసే సమయంలో సెల్‌ఫోన్‌తో మాట్లాడుతూ నడపరాదని సూచించారు. ప్రభుత్వం జారీచేసిన డ్రైవింగ్ లైసెన్స్‌ను వెంట ఉంచుకోవాలి. అధికారులు పత్రాలు అడిగినప్పుడు తక్షణమే చూపించాలని తెలిపారు. వాహనాలు పార్కింగ్ చేసే సమయంలో కేటాయించిన స్థలంలో నిలపాలి. అలా కాకుండా వ్యతిరేక నిబంధనలతో వాహనాలు నిలుపరాదని సూచించారు.

**అలసట వుంటే డ్రైవింగ్ చేయవద్దు:** అలసట వుంటే ఎట్టిపరిస్థితుల్లో వాహనాన్ని నడపవద్దు డ్రైవింగ్ చేయాల్సి వస్తే ముందుగా తగినంత విశ్రాంతి తీసుకునేలా చర్యలు తీసుకోవాలి నిద్ర వచ్చినట్లు అనిపిస్తే వాహనం అపి ముఖాన్ని చల్లనీటితో కడుక్కోవడం, టీ తాగి కొద్దిసేపు సేదతీర్చుకోవాలి. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరం, చట్టరీత్యా నేరానికి అర్హులు అవుతారన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో పరధ్యానంతో చేయవద్దు. వాహనానికి వాహనానికి 50 అడుగులు దూరాన్ని పాటించండి. మలుపులు తిరిగే సమయంలో ఓవర్‌టెక్ చేయకుండా ఇండికేటర్లు ఉపయోగించండి. డ్రైవింగ్ చేసే సమయంలో రోడ్డు సంకేతాలు పాటిచండి. రాంగ్‌రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైతే ఇన్స్‌రెన్స్ వర్తించదు. టూవీలర్‌లో హెల్మెంట్ ధరించాలి. ఫోర్‌వీలర్ డ్రైవర్‌తో సహా సీట్‌బెల్టులు పాటించాలి. ప్రతిఒక్కరు రోడ్డు భద్రతా పాటించాలి. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో జైలుకు పంపడం జరుగుతుంది

# రాష్ట్ర అభివృద్ధి.. చంద్రబాబుతోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**

**ఆస్పరి, డిసెంబరు 7, ప్రభాతవార్త** వైసిపి పాలనలో రాష్ట్రం అప్పులతో కూరుకుపోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఆలూరు ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శంకరబండ, చిరుమాన్‌దొడ్డి, హాలిగేర గ్రామాల్లో టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి ఆద్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పది అంశాలతో కూడిన కరపత్రాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ వైసిపి పాలనతో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో ప్రధానమైనటువంటి రైతు సమస్య వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యంతో పూర్తి చేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు నిరుద్యోగ సమస్య, నిత్యవసర ధరలు, మద్యపానం, ఇసుక మాఫియా, తాగునీటి సమస్య, కరెంటు సమస్య, పంటల గిట్టుబాటు ధరలు, నిలకడలేని పాలన తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చి మాయమాలతో ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల వంశీ, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నౌనేపాటి చౌదరి, మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, మాజీ ఎంపిపి వెంకటేష్, ముత్యాలరెడ్డి, నాగేంద్ర, రాజ్ కుమార్, మహానంది, సోమలింగ, సుదర్శన్, ఎంపిటిసిలు నరసప్ప, రహింతుల్లా, మాజీ ఎంపిటిసిలు జేమ్స్, సంజప్ప, రామాంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ సాలీసాహెబ్, మాజీ కన్వీనర్లు శ్రీనివాసులుగౌడ్, ఎస్ తిమ్మన్న, ఉచ్చీరప్ప యాదవ్, గోవిందు, కరెంటు లక్ష్మన్న, వెంకటేష్, సతీష్‌కుమార్, మహేష్, వీరేష్, చంద్రశేఖర్, ప్రభాకర్, శివ, మునిస్వామి, కృష్ణమూర్తి, శివప్ప, బద్రి తదితరులున్నారు.



# వైఎస్సార్ సుజల స్రవంతి మినీ వాటర్ ప్లాంట్లకు అందక నానా ఇక్కట్లు..

**- గ్రామాల్లో ఖాళీ మినీ ట్యాంకులు దర్శనం**
**- రూ.4కు 20లీటర్ల శుద్ధిజలం హుళక్కేనా..?**
**- వందల సంఖ్యలో రీచార్జ్ కార్డులు మూలకు..**
**- అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేటు ప్లాంట్లదే హవా..**




**తుగ్గలి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** వైఎస్సార్ సుజల స్రవంతి పథకం తుగ్గలి మండలంలో ఆచరణలో నీరుగారుతూ నిట్టూర్చుతోంది. వైఎస్సార్ సుజల స్రవంతి పథకం ద్వార మండలంలోని ఉప్పరపల్లిలో సుమారు రూ.3కోట్ల50 లక్షలతో 24గ్రామాల్లో 26మినీ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మినీ వాటర్ ప్లాంట్లను ఆయా గ్రామాలలోని స్థానిక నాయకులు చాలా ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు చేసి కొంతకాలం ఆయా గ్రామాలలోని 26మినీ వాటర్ ప్లాంట్లకు 5ట్రాక్టర్ల ట్యాంకర్లతో వైఎస్సార్ సుజల స్రవంతి పథకం ద్వారా మదర్ ప్లాంట్ నుండి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు కాంట్రాక్టర్ సరఫరా చేస్తుండేవారు ఇప్పుడు దాదాపు నెలరోజులుగా గ్రామాల్లో మినీ వాటర్ ప్లాంట్‌లకు తాగునీరు సరఫరా నిలిచిపోవడంతో గ్రామాల ప్రజలు అధికారులపై ఆయా గ్రామాల నాయకులపై తీవ్రంగా మండిపడుతున్నారు. మండల పరిధిలోని తుగ్గలి, ముక్కెళ్ల, మార్కెళ్ల, బొందిమడుగుల, నుసరాల, పెండేకల్ ఆర్ఎస్, శభాష్‌పురంలతో పాటు మరిన్ని గ్రామాలకు నీటి సరఫరా చేయడం లేదంటూ ఆయా గ్రామాల ప్రజలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తిందని, మినీ వాటర్ ప్లాంట్‌లలో నీళ్లులేవని తాగునీటి కొరత ఉందని నీటిని సప్లై చేయండి సార్..అని ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు మాత్రం పొంతనలేని సమాధానాలు ఇసూ..

# వైఎస్సార్ సుజల స్రవంతి మినీ వాటర్ ప్లాంట్లకు అందక నానా ఇక్కట్లు..

(మొదటి పేజీ తరువాయి)

తమ గ్రామాల వైపు ఏ ఒక్క అధికారి కన్నెత్తి చూడడం లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పేదల సమస్యలు పరిష్కరించకుండా మాయమాటలు చెబుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ప్రైవేటు వాటర్ ప్లాంట్‌ల వారిదే హవా నడుస్తోందని వారు చెబుతున్నారు. మండలంలోని పలువురు అధికార పార్టీ నాయకులు ఎంతో గొప్ప గొప్ప మాటలు చెబుతూ చేపట్టిన వైఎస్సార్ సుజల స్రవంతి పథకం నీటి సరఫరా నిర్లక్ష్యపు అధికారులు కాంట్రాక్టర్ కారణంగా మినీ వాటర్ ప్లాంట్‌కు నీటి సరఫరా అస్తవ్యస్థంగా మారడంతో గ్రామాల్లో వైఎస్సార్ సుజల స్రవంతి పథకం అబాసు పాలవుతుందని పలువురు అంటున్నారు. తాము మినీ వాటర్ ప్లాంట్ నుండి నీటిని తీసుకునేందుకు రూ.200లు రీచార్జ్ కార్డు రూ.250లు పెట్టి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు రీచార్జ్ కార్డులు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సుమారు 150పైగానే రీచార్జ్ కార్డులు ఉంటాయని గ్రామస్తులు చెబుతున్నారు. మినీ వాటర్ ప్లాంట్‌లకు నీటి సరఫరా గ్రామాల్లో లేకపోవడంతో రీచార్జ్ కార్డులు మూలన పడ్డాయని అంటున్నారు. తమ గ్రామాలకు పట్టణాల నుండి వచ్చే మినరల్ వాటర్ వ్యాన్లు ఆటోలలో తాగునీరు తమ గ్రామాలకు వస్తుంది కానీ, 20లీటర్ల క్యాను రూ.20లు చెల్లించి కొనుగోలు చేసి తాగాల్సిన దుస్థితి నెలకొందని చెబుతున్నారు. ఆ లెక్కన నెలకు చాలా ఖర్చు తాగునీటికి చేయాల్సి వస్తుందని పేదప్రజలు వాపోతున్నారు. వేసవి దృష్ట్యా నీటి వినియోగం అధికం కావడంతో నెలకు మరింత తాగునీటి కోసం ఖర్చు ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో తమకు వైఎస్సార్ సుజల స్రవంతి పథకం ద్వారా రూ.4కే 20లీటర్ల శుద్ధిజలం లభిస్తునడంతో కొంతమేర ఖర్చు తగ్గుతుందని పలువురు భావిస్తున్నామన్నారు. అధికారులు మాత్రం మండలంలోని కొన్ని గ్రామాలకు మాత్రమే ట్యాంకర్ల ద్వార అరకొరగా నీళ్లను సప్లై చేస్తూ తాము అన్ని గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎవరికీ ఇవ్వాల్సిన ముడుపులు వారికి అందడం వల్లే నెలరోజులుగా గ్రామాల్లో తాగునీళ్లు లేకపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని పేద ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ తీసుకుని ప్రతి గ్రామంలోని మినీ వాటర్ ప్లాంట్‌ను పర్యవేక్షించి గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ వాటర్ ప్లాంట్‌లను శుభ్రపరిచి తమకు శుద్ధి జలం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## 'వైభవంగా శ్రీకాశినాయన అరాధనా మహోత్సవాలు ..'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 7, ప్రభాతవార్త :** భక్తుల అరాధ్యదైవం, అవదూత శ్రీకాశినాయన 27వ అరాధన మహోత్సవాలను మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని నాయినిపల్లె రహరిలో వెలసిన కాశినాయన ఆలయంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, సాయినాథమినరల్స్ అధినేత పేరం బయ్యపురెడ్డి సోదరులు, ఆ సంస్థ ఇడి నందకిశోర్‌రెడ్డి అధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిశేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, అకుపూజ, అష్టోత్తరనామావలి, తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం సాయినాథమినరల్స్ పేరం బయ్యపురెడ్డి, నందకిశోర్‌రెడ్డిల అధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలయం వద్ద ప్రత్యేక భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సత్యాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, తెలుగు పండిట్ వైవిఎస్ నారాయణరెడ్డి, పేరం నాగేశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పల్లె రఘునాథరెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## 'దళితులకు భూ పంపిణీలో అవకాశం ఇవ్వండి'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 7, ప్రభాతవార్త :** ప్రభుత్వం 8వ అసైన్‌మెంట్ కమిటీ ద్వారా చేపట్టే భూ పంపిణీలో కొలిమిగుండ్ల మండలంలోని దళితులకు అవకాశం కల్పించాలని ఎపి ఎమ్మార్పీస్ అధ్యక్షులు దండువీరయ్యమాదిగ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో ఆయనను దండువీరయ్యతో పాటు ఎమ్మార్పీస్ మండల కమిటీ అధ్యక్షులు ఎం.క్రిష్ణ మాదిగ, మద్దిలేటి మాదిగ, బెలుం శింగవరం గ్రామానికి చెందిన పలువురు మహిళలు కలిసి విజ్ఞప్తి చేశారు. మండలంలోని బెలుం శింగవరం, బెలుం, గొర్విమానుపల్లె, కోటపాడు, అబ్దులాపురం, నాగిశెట్టిపల్లె గ్రామాల్లోని మాదిగ మహిళకు, ప్రతి మహిళకు 3ఎకరాల భూమిని పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, మాధవ, రాజు, దండ లక్ష్మీదేవి, వెంకటలక్ష్మమ్మ, బాలహుశేనమ్మ, బాల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను చంద్రబాబు రాజకీయంగా ఎదగనివ్వలేదు

**– వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు**

**కర్నూలురూరల్, డిసెంబర్7, ప్రభాతవార్త:**

విజయవాడలో జరిగిన జయహో బీసీ భారీ మహసభకు హాజరైన వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు జయహో బీసీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి బీసీలకు దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా ఆలయ చైర్మన్లుగా మరియు వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా దాదాపు 2500 మందికి చైర్మన్లుగా, డైరెక్టర్లుగా అవకాశం ఇచ్చారని ఆయన అన్నారు. అలాగే బీసీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటారని ఆయన అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ బీసీలను చంద్రబాబు నాయుడు ఓటు బ్యాంకుగా వాడుకున్నారుగాని వారిని రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి ఎప్పుడు సహకారం అందించలేదన్నారు. కాని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల పక్షపాతి అని రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2500మంది బీసీలకు వివిధ చైర్మన్ పదవులు ఇచ్చి బీసీల పై ఉన్న ప్రేమను ఆయన రా ష్ట్ర ప్రజలకు తెలియజేశారని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థి సంఘం నాయకుడి నుంచి.. ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమీటి సభ్యులుగా..



**జూపాడుబంగ్లా, డిశంబర్ 7, ప్రభాతవార్త :** విద్యార్థి సంఘం నాయకుడిగా చేరి సరస్వతి తల్లి ఆశీస్సులతో అంచెలంచెలుగా ఎదిగి నేడుఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులుగా ఎంపిక కాగలిగారు. జూపాడుబంగ్లాకు చెందిన దిలీప్‌రాజ్. స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంస్థలో పనిచేస్తూ వైఎస్‌ఆర్సీపీ విద్యార్థి సంఘం నాయకుడిగా ఎదిగిన దిలీఫ్ రాజు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ సహకారంతో ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులుగా నేడు ఆయన ఎన్నిక కావడంతో మండల హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సచివాలయంలో బుదవారం సర్పంచ్ బాలయ్య, ఎంపిటిసి క ృపాకర్ ఆధ్వర్యంలో ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులైన దిలీప్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దిలీప్ రాజు మాట్లాడుతూ రాజ్యంగా నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఎస్సీఎస్టీల అభివ ృద్ధి కోసం క ృషి చేయడం జరుగుతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతామన్నారు. తనకు ఎస్సీఎస్టీ కమిటి మానిటరింగ్ సభ్యులుగా ఎంపిక చేసేందుకు క ృషి ఎమ్మెల్యే ఆర్థర్ క ృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని సిద్దేశ్వరం గ్రామంలోని చెంచుల సమస్యను వెంటనే పరిష్కరానికి క ృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జంగాల పెద్దన్న, వినయ్, ప్రజా సంఘాల నాయకులు రమేష్, మల్లయ్య, సుదర్శనమ్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎల్‌ఐ నుండి ఫోర్‌మెన్‌కు ప్రమోషన్



**పత్తికొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** పత్తికొండ విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న శ్రీరామనాయక్‌కు ఎస్‌ఎల్‌ఐ నుండి ఫోర్‌మెన్‌కు ప్రమోషన్ రావడంతో ఆదోని డివిజన్ ఎస్సీ, ఎస్టీ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది శ్రీరామనాయక్‌ను పూలమాలలు, శాలువలతో సత్కరించారు. పత్తికొండ విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న శ్రీరామనాయక్‌కు ఫోర్‌మెన్‌గా ప్రమోషన్ రావడంతో ఎమ్మిగనూరుకు బదిలీ చేశారు. ఆయనకు ప్రమోషన్ రావడం పట్ల తోటి విదు త్ సిబ్బంది, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఆయన సేవలు ప్రజలకు మరింతగా ఉపయోగడాలని భవిష్యత్‌లో మరిన్ని పదోన్నతులు పొందాలని వారు ఆకాక్షించారు. పత్తికొండలో పనిచేసిన కాలంలో విద్యుత్ వినియోగదారులు మంచి సేవలు అందించడంతోపాటు, తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలిగి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అలాగే పదవి బాధ్యతలు చేపట్టిన ప్రాంతంలో కూడా విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నారాయణస్వామి నాయక్, పందికోన శ్రీనివాసులు, లక్ష్మన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## శరణార్థులకు అండ..మార్లబండ..

**– నేడు మార్లబండ ఆంజినేయస్వామి రథోత్సవం..**



**సజ్జలగుడ్డం(కోసిగి), డిసెంబరు 7, ప్రభాతవార్త :** రోగాలతో శరణం వేడిన వారికి అండగా నిలచిన మార్లబండ ఆంజినేయస్వామి రథోత్సవం గురువారం సాయంత్రం భక్తుల మధ్య అత్యంత వైభవంగా జరుగనుంది.. రోగాల బారినపడిన వారు ఈ మార్లబండ ఆంజినేయస్వామిని దర్శించుకుని భక్తితో పూజలు చేస్తే వారి రోగాలు మాయమవుతాయని సజ్జలగుడ్డం గ్రామ ప్రజల విశ్వాసం..కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం గ్రామ పంచాయితీ పరిధిలోని ఓ పొలంలో వెలసిన మార్లబండ ఆంజినేయ స్వామికి ప్రత్యేకత ఉందని గ్రామ పెద్దలు తెలియజేస్తున్నారు. సజ్జలగుడ్డం గ్రామం ముందుగా ఈ ప్రాంతంలోనే ఉండేదని, ఆనాడు ఈ స్వామి వారికి గుడి లేకపోవడంతో కేవలం నాలుగు గోడలు మాత్రమే ఉండేవని, దీంతో స్వామి వారికి పూజలు చేసేవారు లేకపోవడంతో ఆంజినేయస్వామి ఆగ్రహించడం జరిగిందన్నారు..దీంతో ఆ ఊరిలోని వారు రోజూ ఏదో ఒక రోగంతో చనిపోతుండేవారని తెలిపారు. ఈ విషయంతో భయాందోళనకు గురైన ప్రజలు తమ నివాసాలను అక్కడి నుండి వేరో చోటకు మార్చారు. అక్కడ కేవలం దేవాలయం మాత్రమే ఒంటరిగా ఉండేది..అయినా ప్రజలకు ఇంకా రోగాలు తగ్గలేదు..అయితే ఈ వింత రోగాలకు కారణం పసికట్టిన కోసిగి దొరలు ఈ స్వామి వారికి ఉన్న నాలుగు గోడలతో పాటు దేవాలయాన్ని పునరుద్దరించారు. అంతేకాక ఇక్కడనే స్వామి వారికి నిత్య పూజలు చేసి ప్రతి సంవత్సరం రథోత్సవం జరిగేలా చర్యలు తీసుకున్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధి పూర్ణమి రోజు సాయంత్రం స్వామి వెలసిన పొలాల్లోనే రథోత్సవం జరుగుతోంది.. దీనికి సంబందించి గ్రామానికి చెందిన కరణం కురువ బసిరెడ్డి వంశీకులే ఈ ఆలయ ధర్మాన్ని నిర్వహించాలని, గుడికి మాన్యంతో పాటు ధర్మకర్తను కూడా దొరలు అప్పగించారు. కరణం బసిరెడ్డి తదినాంతరం ఆయన కుమారుడు విశ్వనాథరెడ్డి, హనుమంతరెడ్డిలు ఈ ఆలయ ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. అలాగే కోసిగయ్య దేవాలయం గుడి అర్చకులు శ్రీరాములు ఈ గుడికి పూజారిగా వ్యవహరిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.. కాగా ఈ రథోత్సవాన్ని ఇరుపన్నగారి మల్లికార్జున, తిరుమల అనే దేవాలయ మేటీల ఆధ్వర్యంలో ఈ రథోత్సవాన్ని జరుపుతున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.. ఇక ఈ రథోత్సవం సందర్భంగా భక్తులు గ్రామం నుండి మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో సంబరంగా వెళ్లి స్వామి వారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా జరిగే ఈ రథోత్సవానికి నియోజకవర్గ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు వివిధ రాజకీయ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ఎరిసావలి నేతృత్వంలో ఎస్ఐ రాజారెడ్డి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..

## జిల్లాలో కోవెలకుంట్ల మండలం అబివృద్దిలో వెనుకబాటు

**: పల్లెలో ప్రగతి, పరిశుభ్రతపై దృష్టి పెట్టండి**

**: సచివాలయాల్లో ఉన్నత చదువులు అభ్యసించిన వారున్నారు.**



**కోవెలకుంట్ల, డిశంబరు 7, ప్రభాతవార్త :** అబవృద్ధి విషయంలో కోవెలకుంట్ల మండలము అన్ని విదాలుగా వెనుక బాటు ఉందని జిల్లా కలెక్టరు మనజీర్‌జిలానీ అన్నారు. బుదవారము స్థానిక ఉర్దూపాఠశాల్లో యంపిడిఓ మహమ్మద్ దౌలా అద్యక్షతన గ్రామ పంచాయితీ అబివృద్ధి ప్రణాళికా అనే అంశముపై అదికారులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ శిక్షణా కార్యాక్రమము జిల్లా కలెక్టరు అకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్బముగా అయన మాట్లాడుతూ అబివృద్ధివిషయంలో కోవెలకుంట్ల మండలం అన్ని విదాల వెనుక బాటు ఉందని చెప్పారు. ప్రతి శాఖలో కూడా వెనక ఉందని చెప్పారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్లలో ఇమినేషము విషయంపై అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 35-40శామము పిల్లలకు ఇమినేషన్ చేయాల్సి ఉందని చెప్పారు. ముఖ్యంగా అంగన్‌వాడీ సెంటర్ల యందుద వెయింట్ హైటు కొలతలు మిషన్ ఖచ్చితంగా ఉండాలని సూచించారు. అలాగే ఇమినేషన్ వర్కర్లకు సూపరువైజర్లు శిక్షణిఇవ్వాలని చెప్పారు. వైయస అర్ సంపూర్ణ పోషక కిట్లు అందించాలని చెప్పారు. వీటిని గర్బిణీ స్త్రీలకు పంపినీ చేశారా అంటు కలెక్టరు ప్రశ్నించారు. ముఖ్యంగా గ్రామాలు అబివృద్ధి చెందాలంటే సర్పంచులను వార్డు మెంబర్లకు సచివాయల సిబ్బంది చైతన్య పరచాలని చెప్పారు. అందులో చాలా మంది ఉద్యోగులు ఉన్నత చదువులు చదవిన వారు ఉన్నారని చెప్పారు. వీరంత కలిసి పల్లెలో ఉన్న సమస్యలను పరిస్కరించడానికి శ్రమించాలని కోరారు. అలాగే ప్రభుత్వం అంటే నిర్లక్ష్యముగా ఉంటారని అపవాదము ఉందని దానిని రూపమాపాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని సచివాలయ వ్యవస్థ మనకు ఉందని అందు వల్ల ప్రజలకు మంచి చేయాలని చెప్పారు. ముఖ్యంగా పల్లెలోనే జనము అదికముగా ఉన్నారని చెప్పారు. 7శాతము మంది ప్రజలకు గ్రామీణ ప్రా ంతాల్లో నివాము ఉంటున్నారని చెప్పారు. వారికి అందరము కలిసి మంచి చేద్దామని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరు సిన్‌శార్టిగా, సీరియస్‌గా పని చేస్తే మండలము అన్ని శాఖల్లో ఇతర మండలాల మాదిరిగా మందుకు వస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో యంపిపి భీమిరెడ్డి రమాదేవి, భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, తశీలుదారు పుష్పకుమారి, ఈఓ బాలంజనేయులు, యంఈఓ తిమ్మారెడ్డి సర్వశిక్షఅబియాన్ ఎఈఎ మదు, పిఅర్ ఈఎ ఇబ్రహీంఖాన్, గుంజలపాడు రామసుబ్బారెడ్డి వెలుగు ఎపియం, గురుస్వామి, ఉపాది అదికారి, జయబారత్‌రెడ్డి, విద్యుత్ ఎఈ సుబ్రమణ్యము, తదితరులు పాల్గొన్నారు.

## బడిబస్సు సమయపాలన పాటించాలని విద్యార్థులు ధర్నా



**గోనెగండ్ల డిశంబరు 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కులుమాల, చిన్నమరివీడు, హెచ్ కైరవాడి గ్రామాలకు చెందిన బడిబస్సు సమయానికి రాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్‌ఎఫ్‌ఐ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, మండల శాఖ అధ్య క్షుడు ఖాజా అన్నారు. సమస్యను పరిష్కరించాలంటు రోడ్డు పై అరగంట పాటు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు సాయం త్రం బడిబస్సు కోసం మూడు గంటలు వేచి ఉండాల్సిన పరస్థితి ఏర్పడుతుందన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు పాఠశాల, కాలేజి దగ్గర సాయంత్రం పూట ఆకతాయిలు, మద్యం సేవించేవారు తిరుగుతూ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారని వారన్నారు. ఈ సమస్య కారణంగా పలువురు విద్యార్థినిలు విద్యకు దూరమైన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని పలు మార్లు ఎమ్మిగనూరు ఆర్‌టీసీ డీఎం దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఫలితం కనిపించలేదన్నారు. ఇప్పటికైె సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నందికుమార్, సలీం, మురళి, సురేష్, మోహన్, చత్రపతి, చిరు, రజాక్, మంజూనాథ్, భరత్, కార్తిక్, ఆశోక్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ వాలీబాల్‌కు ఎన్నికైన విద్యార్థులు

**దేవనకొండ, డిసెంబరు 7, ప్రభాతవార్త :** జిల్లాస్థాయిలో జరిగిన అండర్-17వాలీబాల్ ఎస్‌జిఎఫ్ సెలక్షన్స్‌లో భాగంగా కర్నూలులోని ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లాలోని 14నియోజకవర్గాల నుండి అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొని హోరాహోరీగా పోటీపడ్డారు. అందులో భాగంగా జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి దేవనకొండ మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి డి జావిద్, రెయిన్‌బో పాఠశాల విద్యార్థి దస్తగిరిలు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాషిణి, పిడి మద్దిలేటి, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## విభిన్న ప్రతిభావంతులకు మోటర్ సైకిళ్లు

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** నంద్యాల కలెక్టరేట్‌లోని వైయస్‌ఆర్ సెంటనరీ హాల్‌లో బుధవారం ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంస్థ కర్నూలు వారి అహ్వానం మేరకు మోటరైజ్‌ర్డు, మూడు చక్రాల వాహనాలు (పెట్రోల్‌తో నడు వాహనాలు) కొరకు నంద్యాల జిల్లాలో 286 మంది విభిన్న ప్రతిభావంతులు (శారీరక వైకల్యం గలవారు) అన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకున్నారు. వీరిలో 176 మంది అర్హతగల వారని వారియొక్క ధృవపత్రాలు జిల్లా కమిటీ పరిశీలించడమైంది. ఈకమిటీలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టరు సాంఘీక సంక్షేమ అధికారి, రోడ్డు రవాణ కమిషనరు, ట్రైబల్ వేలే ఫ్ర్ అధికారి, అర్థోఫెడిక్ సర్జన్, జిల్లా శిశుసంక్షేమ అధికారి కన్ ్వనర్‌గా వయోవృద్దుల సంక్షేమశాఖ అధికారి పాల్గొని ధృవపత్రాలు పరిశీలించారు. ఇందులో 110 ధృవపత్రాల వివిధ కారణాల చేత తిరస్కరించడమైందన్నారు.

## హెచ్‌ఐవి,ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ నంద్యాల జిల్లా కళాజాత బృందాలతో వీధి నాటకాల ద్వారా హెచ్‌ఐవి/ ఎయిడ్స్‌పై అవగాహన కార్య క్రమాలు సర ్పంచ్ బాష సమక్షంలో ఈకార్యక్రమంలో శిరివెళ్ళ మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో వీధి నాటకం దా ్వరా హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది. ఎలా వ్యాపించదు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధి గ్రస్థుల పట్ల వివక్షత, చిన ్నచూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి. అదేవిధంగా క్షయ సుఖవ్యాధులు, కండోమ్ యొక్క ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్య క్రమం లో పంచాయితీ సె క్రెటరీ వెంకటేశ్వర్లు, 104 ఓ సంపత్‌కుమార్ చైల్డ్‌ఫండ్ ఇండియా సూపర్‌వైజర్ మీరం రెడ్డి, లింకువర్కర్లు అంజనేయులు, కళాజాత బృందం శంబుప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొ ్గన్నారు.



## నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయండి

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** వైయస్‌ఆర్ జగనన్న బడుగు వికాసం పిఎం ఈజిపి తదితర పథకాల ద్వారా పారి శ్రామిక రంగాన్ని అభివృద్ధిచేసి నూతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రొత్సహించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా పరిశ్రమల మేనేజరును అదేశించారు. బుధవారం ఆయన చాంబార్‌లో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఎస్సీ ్, ఎస్టీ చాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాధ్, జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీనివాసయాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటనారాయణ తదతరులు పాల్గొ ్గన్నారు. ఈసందర్భంగా జిల్లా ్ల కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ జిల్లాలలో పరిశ్రమల స్థాపనకు నిరుద్యోగ యువతకు పెద్దపీట వేయాలని, వైయస్‌ఆర్ జగనన్న బడుగు వికాసం ప్రధాన మంత్రి ఉపాధి కల్పన తదితర పథకాల ద్వారా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఎస్సీ, ఎస్టీల యొక్క అభ్యున్నతి ఎంతో అవసరమని ఇందుకు అవసరమైన రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని కోరారు. యువ పారిశ్రామిక వేత్తలకు బ్యాంకర్ల సహకారం పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ఇచ్చే అనుమతుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. నిరుదో ్యగ యువతకు బ్యాంకుల ద్వారా రుణసదుపాయం ఇప్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రసిడెంట్ రామలింగారెడ్డి, డిపార్టుమెంట్ అఫ్ ప్యాక్టరీస్ తదితర అధికారులు పాల్గొనా ్నరు.

## గురుకుల పాఠశాలను తనిఖీచేసిన జిల్లా కోఆర్డినేటర్

**పత్తికొండ, డిసెంబర్7, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో ఉన్న చక్రాల రోడ్డులో బాలికల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలకు సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆ పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు ప్రతి టీచర్ కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించడం జరిగింది. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, తాగునీరు సమస్యలు లేకుండా చూడాలని ఆమె సూచించారు.

## గ్రామీణాభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం

**సిబెళగల్, డిసెంబర్7, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో బుధవారం మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామీణాభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఏ.సి. రాముడు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులను, పారిశుధ్యం, తాగునీరు, హెల్త్ సెంటర్ ప్రభుత్వ నిధులతో గ్రామీణాభివృద్ధిని చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళిక పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొంతల మునెప్ప, ఈవోఆర్డీ సందీప్, గ్రామీణాభివృద్ధి ప్రణాళిక అధికారి ఉరుకుంద, ఎంఈవో జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనెనాయక్, పీఆర్ ఏఈ గంగరాజు, ఏపీఎం వెంకటస్వామి, ఏపీవో లక్ష్మన్న, ఎన్‌ఆర్ఈజీఎస్ ఈసీ పృద్వీరాజ్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు కోసిగి విద్యార్థి ఎంపిక..

**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** కర్ణాకట రాష్ట్రం బెంగుళూరులో జరుగుతున్న సౌత్‌జోన్ ఇంటర్ కళాశాలల కబడ్డీ పోటీలకు కోసిగి నారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థి ఈరన్న ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఉసేనయ్య, షేక్షావలి, చౌడయ్యలు తెలిపారు..నారాయణ కళాశాల తరుపున ఎంపికైన డిగ్రీ విద్యార్థి ఈరన్నను బుధవారం కళాశాల యాజమాన్యం అభినందించింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల డోన్‌లో జరిగిన అంతర్ యూనివర్సిటి కబడ్డీ పోటీలకు సంబందించి తమ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభను కనపరచడం జరిగిందన్నారు.. దీంతో బెంగుళూరులో జరుగుతున్న దక్షణ ప్రాంత కళాశాల అంతర్ యూనిరర్సిటి కబడ్డీ పోటీలకు తమ పాఠశాల తరుపున విద్యార్థి ఈరన్న పాల్గొని కళాశాలకు పేరు తీసుకురావడం సంతోషమన్నారు.. ఇలా తమ కళాశాల పేరును రాష్ట్రస్థాయిలో అలాగే జాతీయ స్థాయిలో తీసుకువస్తున్న క్రీడా విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని, అలాగేక్రీడాలలో విద్యార్థులను మేటీలుగా మార్చుతున్న పీడీ బాలకృష్ణ ఎంతో అభినందనీయుడన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాలాజి అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



**ప్యాపిలి డిసెంబరు7(ప్రభాతవార్త ):** వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలోని బుధవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం మద్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చివేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ప్రజల వద్దకు వెళ్లి జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తున్నామని పేర్కొన్నారు. గత మూడేళ్ళలో పెంచిన ధరల వల్ల దేశంలో కెల్లా అత్యధిక ధరలకు రాష్ట్ర ప్రజలు పెట్రోల్‌ను కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల నేడు ఏటా ప్రతి కుటుంబంపై 25వేల రూపాయల ఆర్థికభారం పడుతున్నదన్నారు. గంజాయి ఎగుమతులలో రాష్ట్రం దేశంలోనే ప్రధమస్థానంలో ఉండటం దారుణమన్నారు. మౌలిక వసతులు లేక రాష్ట్రానికి ఒక్క రూపాయి పెట్టుబడి కూడ రాని దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మూడు సంవత్సరాల వైకాపా ప్రభుత్వ పాలనలో ఇసుక ధర నాలుగు వందల శాతం పెరిగి రోజు వారి కూలీలకు ఉపాధి లేకుండ చేసిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రకటించారు. అనంతరం ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్ఇ.రాఘవేంద్ర, గొల్ల రామ్మోహన్, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, గండికోట రామసుబ్బయ్య, చిన్న సుంకయ్య, ఆర్‌సి.మద్దిలేటి, కలచట్ల వెంకటరాముడు, రంగన్న, గండికోట పెద్ద రామాంజనేయులు, నాగేంద్ర, మౌలాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి



**గోనెగండ్ల డిశంబరు 7 ప్రభాతవార్త :** నిరుద్యోగులు,యువకులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఎదాగాలని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సోమ శేఖర్ రెడ్డి,ఎన్ఈజీఎస్ పీడీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశం భవనం నందు నిరుద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ నిరుద్యోగుల స్వయం కృషితో ముందుకురావాలన ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలను ఉపయోగించుకోని వ్యాపారాలు ఇతరత్ర పనులు చేసుకొని ఎదగాలన్నారు.ప్రస్తుతం నిరుద్యోగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్,పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సాయి మందిరాల్లో దత్త జయంతి వేడుకలు



**బనగానపల్లె,డిసెంబర్7,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతిని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.బనగానపల్లె పట్టణంలోని అవుకు రోడ్డులో గల సాయిబాబా మందిరం,శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోని సాయి మందిరం,యాగంటిమార్గంలోని సాయిసేవాశ్రమం,నందవరం,పలుకూరు, నందివర్గం,కొత్తపేట తదితర గ్రామాల్లోని ఆలయాల్లో దత్త జయంతి కార్యక్రమాలు భక్తులు జరుపుకున్నారు.ఉదయం నుండి సాయి మందిరాల్లో సాయిబాబాకు పాలాభిషేకం నిర్వహించారు.ఉదయం,మధ్యాహ్నం,సాయంకాలం,రాత్రి హారతులు భక్తులతో కలిసి వేడుకగా నిర్వహించారు.బీజేపీ నేత ముత్తుకూరు శ్రీనివాసులు మరియు ఆయన సతీమణి ప్రమీలా ఆధ్వర్యంలో అవుకు రోడ్డులోని సాయిమందిరంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ సాయిబాబాకు పల్లకిసేవ,భజనలు వేడుకగా నిర్వహించారు.ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా శ్రీరామ సుబ్రహ్మణ్యంను ఎంపిక చేశారు.ఆయనను కమిటీ సభ్యులు,భక్తులకు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ పూర్వపు అధ్యక్షులు టంగుటూరి శివచంద్రయ్య,గుండా శ్రీనివాసులు, గాధంశెట్టి వేణుగోపాల్,సు బ్రహ్మణ్యం,ఆయిల్ బాబు,గుండా రవికుమార్,నూకల నాగరాజు,గుండా మురళీ,వాసవీ క్లబ్ గవర్నర్ గుండా సుప్రజ,మధుసూదనరెడ్డి,కూరగాయల ప్రసాద్,పి.సి.పుల్లయ్య,బోయ నాగరాజు,మహేశ్వరరెడ్డి,నూకల ప్రసాద్,రంగయ్య,సాయిసేవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జెడ్పీటీసీ



**మిడుతూరు, డిశంబర్07, ప్రభాతవార్త ;** మండలంలోని మాసాపేట గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన కలబందలపాడు గ్రామంలో ఐటీసీ లిమిటెడ్ అగ్రి బిజినెస్ డివిజన్ వారి సౌజన్యంతో గుంటూరు వారు నిర్మించిన గ్రామీణ సురక్షిత నీటి కేంద్రంను జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సమాజంలో మంచి నీటి ప్రాధాన్యత బాగా పెరిగిందని, ప్రజల ఆరోగ్యాలపై మంచి ప్రభావం చూపించే నీటి కేంద్రాలను గ్రామాలకు అందజేయడం మంచి పరిణామమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న సంస్థపై ప్రజలకు మంచి చేయడం పట్ల ప్రతిఒక్కరూ కృతజ్ఞతలు తెలపాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కంపెనీ ప్రతినిధులకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జనార్దన్‌రెడ్డి, అన్వర్‌బాషా, రామ సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు రవి, బిజినెస్ మేనేజర్ ప్రశాంత్‌జోషి, ఏరియా మేనేజర్ హరి సర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో అభివృద్ధిని మరిచిన అధికారులు

– టెండర్ల ప్రక్రియలో జాప్యం తగదు



**కౌతాళం, డిశంబర్07, ప్రభాతవార్త ;** కౌతాళం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు నిర్వహణకై టెండర్లు వేయాల్సి ఉండగా, ఈ యేడాది డిశంబర్ నెల మొదలై రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి టెండర్లు నిర్వహించలేదని బీజేపీ మండల కార్యదర్శి రామచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కనీసం టెండర్ దండోరా కూడా గ్రామంలో చాటింపు వేయలేదన్నారు. ఇంతకీ అధికారుల నిద్ర మత్తులో ఉన్నారా లేక గతంలో ఉన్న టెండర్ దారులకు అమ్ముడు పోయారా అని ప్రశ్నించారు. గ్రామంలో పారిశుద్ధ్యం ఏర్పడి తాగునీరు అందించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టెండర్లు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## హోరాహోరీగా బండలాడుగు పోటీలు



**తుగ్గలి,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగనేని దొడ్డి గ్రామానికి సమీపాన గద్దవాలిన మహాముని కొండల్లో వెలసిన భూదేవి,శ్రీదేవి శ్రీ మునిస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీ నంద్యాల పక్కీరప్ప తాతయ్య స్వామి గురు పీఠం ఆవరణలో బుధవారం న్యాక్యాటగిరి విభాగంలో రాష్ట్రస్థాయి రాతిదూలం పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను జడ్పిటిసి పులికొండ నాయక్,వైసిపి నాయకులు నునసరాల ప్రతాప్‌రెడ్డి,రంగారెడ్డి, బొందిమడుగుల మునిరెడ్డి,ఈశ్వర్‌రెడ్డి,గుంతరఘు,లింగనేని దొడ్డి స్థానిక వైసిపి నాయకుడు మధులు ప్రారంభించారు. ఈ పోటీల్లో 15జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఎద్దుల బలప్రదర్శన పోటీలలో మొదటి బహుమతి రూ.40వేలు ఎద్దుల రవీంద్రనాథ్‌రెడ్డి,చక్రాయి పేట సింగనమల అనంతపురం జిల్లా పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి విజేతకు బహుమతి అందచేశారు. 2వ బహుమతి రూ.30వేలు రాజశేఖర్‌రెడ్డి దర్శి ఒంగోలు జిల్లా వారికి ఎస్ఐ మల్లికార్జున,3వ బహుమతి రూ.20వేలు కందూరు రాంభూపాల్‌రెడ్డి గుంప్రమాందిన్నె నంద్యాల జిల్లా,4వ బహుమతి రూ.10వేలు ఆర్ భీమలింగప్ప పెంచికలపాడు అనంతపురం జిల్లా,5వ బహుమతి రూ.5వేలు మంగమ్మ ఆర్ కానాపురం కర్నూలు వారు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

## మహిళల అభ్యున్నతి కోసం పాటుపడాలి

– త్రీటౌన్ సిఐ శ్రీరామ్,ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి

**ఆదోని,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతి కోసం పాడుపడాలని త్రీటౌన్ సిఐ శ్రీరామ్,ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి,త్రీటౌన్ ఎస్ఐ మునిప్రతాప్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఆర్ట్స్ కళాశాలలోని గోల్డెన్ జూబ్లీ హాల్‌లో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య(టిఎన్ఎస్ఎఫ్) ఆదోని నియోజకవర్గ కమిటీ ఆద్వర్యంలో ఓ చెల్లి జర జాగ్రత్త అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బోయ తేజ,బెస్త సూర్య,బల్లేకల్ సూర్యల అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన సిఐ శ్రీరామ్,ఎస్ఐలు విజయలక్ష్మి,త్రీటౌన్ ఎస్ మునిప్రతాప్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు,ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు అయ్యప్ప,నళిని, ఉమాదేవిలు మాట్లాడుతూ సమాజంలో ప్రతి శాకలో మహిళలు,విద్యార్థినీలు ఎదుర్కొంటున్న సమస్యలు దారుణమని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజు మహిళను అతికిరాతకంగా మత్య చేశారని,విద్యార్థినులు ఎందరోసమస్యలు ఎదుర్కొంటున్నారని స్వశక్తితో ముందుకెళ్లాలనే ప్రయత్నంలో దాడులు,ఘనటలు,దుర్ఘటనలు,హత్యలు, మానభంగాలు,అత్యాచారాలు జరుగుతున్నాయని వీటన్నింటిని రూపుమాపి మహిళల అభ్యున్నతి కోసం నవ భారత నిర్మాణంలో మహిళల రక్షణ కోసం కఠిన చట్టాలు తీసుకురా వాలన్నారు. అనేక పోక్సో లైంగిక వేధింపులు మరియు ఇతరిత్ర సమస్యలు కఠిన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సూర్య,కపటి గణేష్,రాజారత్నం,అబ్దుల్ నూర్,మహేష్ ఆర్ట్స్ కళాశాల కమిటీ సభ్యులు రవికుమార్, గౌతం, వెంకటేష్, కుమార్, వీరేంద్ర,రామాంజి,షేక్షా,ప్రవీణ్,మహిళా కమిటీ నాయకురాలు ఫౌజీ, రామలక్ష్మి,బుజ్జి,భవిత,మానస,దీప్తి,స్వప్న,శ్వేత తదితరులున్నారు.



మాట్లాడుతున్న పోలీసు అధికారులు

## మహిళల అభ్యున్నతి కోసం పాటుపడాలి

- టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

ఓ చెల్లి జర జాగ్రత్త అనే అంశంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న అధికారులు

**ఆదోనిలీగల్, డిశంబర్07, ప్రభాతవార్త ;** ఆదోనిలోని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గోల్డెన్ జూబ్లీ హాల్‌లో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) ఆదోని నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బోయతేజ, బెస్త సూర్య, బల్లేకల్ సూర్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మూడో పట్టణ సీఐ శ్రీరామ్, ఇస్వీ ఎస్ఐ విజయలక్ష్మి, మూడో పట్టణ ఎస్ఐ మునిప్రతాప్, టీఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ఆర్ట్స్ కళాశ్రాల అధ్యాపకులు అయ్య ప్ప, నళిని, ఉమాదేవి మాట్లాడుతూ సమాజంలో ప్రతిశాఖలో మహిళలు, విద్యార్థిణులు ఎదుర్కొంటున్న సమస్యలు దారుణమని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలో విద్యార్థిణులు ఎందరో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. స్వయంశక్తితో ముందుకు వెళ్లాలన్న కలలు కంటూ ప్రయత్నంలో దాడులు, ఘటనలు దుర్ఘటనలు, హత్యలు, మానభంగాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, వీటిని రూపుమాపి మ హిళల అభ్యున్నతి కోసం నవ భారత నిర్మాణంలో మహిళల రక్షణ కోసం కఠిన చట్టాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సూర్య, కపటి గణేష్, రాజారత్నం, అబ్దుల్, నూర్, మహేష్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కమిటీ సభ్యులు రవికుమార్, గౌతం, వెంక టేష్, కుమార్, వీరేంద్ర, రామంజి, షేక్షా, ప్రవీణ్, మహిళా కమిటీ నాయ కురాలు ఫౌజీ, రామలక్ష్మి, బుజ్జి, భవిత, మానస, దీప్తి, పాల్గొన్నారు.

## అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలి..

–మహిళలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన సదస్సు..



**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** అమ్మాయిలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ పట్ల ఎదుటి వారి ప్రవర్తనపై అవగాహన కలిగి ఉండాలని కోసిగి మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, అంగన్‌వాడీ సూపర్వైజర్ గురుశేఖరమ్మలు అన్నారు.. బుధవారం కోసిగిలోని 15వ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలపై లైంగిక వేధింపులు అనే అంశంపై స్త్రీ, శిశుసంక్షేమ శాఖ తరుపున అవగాహన సదస్సును నిర్వాహించారు.. ముందుగా మహిళలుపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టాలని కోరుతూ కిశోరబాలికలు, మహిళలతో ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా 15వ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు.. అనంతరం మహిళలను ఉద్దేశించి సర్పంచ్ అయ్యమ్మ, సూపర్‌వైజర్ గురుశేఖరమ్మలు మాట్లాడుతూ కొంత మంది మగవారు మాటలు సందర్భంలో మహిళలను, అమ్మాయిలను స్పర్శించడం, వారికి మాయ మాటలు చెబుతారని అలాంటివారి అభిప్రాయాలను గుర్తించి వారికి దూరంగా ఉండాలన్నారు.. చదువుకునే వయస్సులో అమ్మాయిలు ఎటువంటి ఆలోచన లేకుండా అందరితో సరదాగా మాట్లాడుతారని దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది యువకులు చెడు తలంపులతో ప్రవర్తిస్తారని, కావున అలాంటి యువకులు పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలన్నారు..ముఖ్యంగా లైంగిక వేధింపుల విసయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయని తెలిపారు.. కావున తమ పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తమ తల్లిదండ్రులకు గానీ, పోలీసులకు గానీ తెలుపాలన్నారు.. అందుకే రాష్ట్ర ప్రభుత్వం దిశ యాప్‌ను విస్తృతంగా అమలు చేస్తోందన్నారు..ఈ దిశ యాప్‌ను, దిశ చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం మధుమతి, అంగన్‌వాడీ టీచర్లు హెప్పిబారాణి, వరలక్ష్మి, లూసమ్మ, శైలజా, మద్దమ్మ, జ్యోతి, దేవి, నాగవేణి, లత, వెంకటమ్మ, పద్మ, గట్లుపద్మ, సువర్ణ, నాగరత్న, రాములమ్మ, శశిరేఖ, మణి, భీమలింగమ్మ, నాగలక్ష్మి, ఆశవర్కర్ రామకృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు..

## డెంగ్యూవ్యాధిపై అప్రమత్తం చేయాలి



**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 7, ప్రభాతవార్తః** జిల్లాలో శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి వారిలో అవగాహనకల్పించాల్సిన బాధ్యత వైద్యసిబ్బందే అంటూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం కార్యాలయంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ,మలేరియా వ్యాధులకు సంబంధించిన కేసులు తగ్గ విధంగా సబంధిత అధికారులు కృషిచేయాలని అదేశించారు. గత సంవత్సరం నమోదు అయిన కేసుల ప్రాంతాలను గుర్తించి ఈఏడాది ఆ ప్రాంతంలో కేసులురాకుండా తగిన జాగ్రత్తలు ఆ ఏరియా పిహెచ్‌సి సిబ్బంది తగినవిధంగా యాక్షన్‌ప్లాన్ తయారుచేసుకోవాలని సూచించారు. ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం ప్రతివారం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఎఎన్ఎంలు తమకు సంబంధించిన విధులను యాప్ నందు అప్‌లోడ్ చేయాలన్నారు. జిలాల్ల మలేరియా అధికారి కామేశ్వర్‌రావు మాట్లాడుతూ డెంగ్యూ ర్యాపిడ్ కిట్లు సక్రమంగా వినియోగం జరిగే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ప్రతి పిహెచ్‌సిలో ల్యాబ్‌లకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి ల్యాబ్‌టెక్నిషియన్లకు సూచనాలు ఇవ్వాలని అదేశించారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.జగదీష్ చంద్రారెడ్డి, రవీంద్రనాయక్, వరప్రసాద్‌రెడ్డి, సబ్‌యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి - సిఐ



**వెల్దుర్తి,డిసెంబర్7,ప్రభాతవార్త :** దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్అన్నారు. పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలోని కాలనీలో ఆయన పోలీస్‌సిబ్బందితో కలిసి బుధవారం గడపగడపకు వెళ్లి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఎవరిపైనను అనుమానం వచ్చిన తమకు తెలపాలన్నారు.ఊరికి వెళితే చుట్టుప్రక్కల వారికి తెలియజేయాలన్నారు.పగటి సమయంలో ఏ ఇంటికి తాళం వేసారో గమనించేందుకు రకరకాల వేషాలతో దొంగలు సంచరిస్తారన్నారు.ఎక్కువ రోజులు ఊర్లకు వెళ్లే వారు పోలీస్‌స్టేషన్‌లో చెప్పి వెళితే రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ ఏర్పాటుచేస్తామన్నారు.

## ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ; టీడీపీ



**కౌతాళం, డిశంబర్07, ప్రభాతవార్త ;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా మోసం చేస్తోందని, నిత్యావసర సరుకుల ధరలను పెంచుతూ, మూడు రాజధానుల పేరుతో మభ్యపెడుతోందని టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటపతిరాజు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌టీఆర్ నగర్‌లో 'ఇందే కర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మరియు క్లస్టర్ యూనిట్ సభ్యులు కలిసి ఇంటికి తిరిగి ప్రజల్లో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అక్కడున్న ప్రజలు,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికార పార్టీ, ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివరించారు. రానున్నది చంద్రన్న ప్రభుత్వమేనని, టీడీపీ పార్టీని 2024 ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రైతుసంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతిరాజు, నాయకులు డాక్టర్ రాజానంద్, నరసప్ప, గొట్టయ్య, పంపాపతి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచడం అందిరి బాధ్యత



**గోనెగండ్ల డిశంబరు 7 ప్రభాతవార్త :** మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్ఆర్ఈజీఎస్ పీడీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.బుధవారం గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర గతంలో నాటిన మొక్కలను పరిశీలించారు. గతంలో ఎన్ని మొక్కలు నాటారు అందులో ప్రస్తుతం ఎన్ని మొక్కలు బతికాయి అని ఉపాధి హామీ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు.మొక్కలు చనిపోయిన చోట మరో మొక్కను నాటాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దాన్ని పెంచే బాధ్యత తీసుకోవాలని కోరారు. అలాగే ఎల్లెల్సీ పిల్ల కాలువలో జరుగుతున్న పిచ్చి మొక్కల తొలిగింపు పనులను ఆయన పరిశీలించారు. పనులు శ్రద్ధగా చేయాలని కూలీలకు సూచించారు.ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పిస్తున్నామని వలసలు నివారించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈకార్యక్రమంలో ఏపీవో బొజ్జయ్య,ఇసి ఉస్మాన్‌భాష, ఉపాధి సిబ్బంది,కూలీలు పాల్గొన్నారు.

## కందిపంటను కోసిన వారిపై కేసు నమోదు



**వెల్దుర్తి,డిసెంబర్7,ప్రభాతవార్త :** మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో గల తన పొలంలో పండించిన కందిపంటను దౌర్జన్యంగా కోసేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన పసుపురాతి సరస్వతి బుధవారం వెల్దుర్తి పోలీసులను ఆశ్రయించింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 22/02లో 1.78ఎకరాలు, 28-1లో 1.65 ఎకరాలు మొత్తం 3 ఎకరాల 43 సెంట్ల భూమి తనకు కలదన్నారు.అయితే పై సర్వే నెంబర్లలో గత 3 నెలల కిందట కందిపంటను వేశామన్నారు.తన ప్రక్క ఇంటి వారు మీ పొలంలో ఎవరో కందిపంటను కోసేశారని తెలుపగా తను పొలానికి వెళ్లి చూడగా తమ బంధువులు జగదుర్తి,సూదేపల్లి,హైదరబాద్‌కు చెందిన వారు పంటను కోస్తున్నారు.తాను అడ్డుపడి మా పొలంలో మీరు ఎందుకు కందిపంటను కోస్తున్నారని అడుగగా అడ్డం వస్తే మిమ్మల్ని బ్రతకనివ్వమని హెచ్చరించారని ఆమె పేర్కొన్నారు.తమ పొలంలోని కందిపంటను కోసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.ఆమె ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## వ్యవసాయ పద్దతులపై రైతులకు అవగాహన



**రచ్చుమర్రి(మంత్రాలయం),డిసెంబర్ 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఆర్డిప్(ఏపి ఆర్‌డిఐపి) మండల కో-ఆర్డినేటర్ రమేష్ ఆధ్వర్యంలో రైతులకు వాతావరణ అనుకూల వ్యవసాయ పద్దతులపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు అధిక దిగుబడులు సాధించేందుకు అధిక మొత్తంలో రసాయనిక మందులు వాడుతున్నట్లు తెలిపారు.దీనిద్వారా రైతుల పంటలు నాశనం కావడమేతప్ప అధిక దిగుబడులు సాధించడం కష్టమన్నారు.రైతలు అప్పులపాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు.ప్రకృతి వనరులు, పశువుల వ్యర్థాలు ఉపయోగించి నాణ్యమైన,ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని చెప్పారు.అదేవిధంగా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.ఏ వాతావరణానికి ఏఏ రకాల పంటలు వేసుకోవాలో తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రిలయన్స ఫెసిలిటేటర్ భీమేష్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎంపిపి,మండ్రో బాలుర పాఠశాలలో.. నాడు-నేడు పనులకు మోక్షమెప్పుడు..?




**పత్తికొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త :** పట్టణంలో ఎంపిపి,మండ్రో బాలుర పాఠశాలలో నాడు-నేడు కింద పాఠశాలలో పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18లక్షల నిధులు మంజూరు చేసింది. అయితే నిధులు మంజూరై దాదాపు నెలరోజులు కావస్తున్నా ఇప్పటివరకు పనులు మొదలు కాలేదు. ఆ పాఠశాలలో 105మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే పాఠశాల నిర్మాణ పనులు,మేజర్,మైనర్ రిపేర్లు చేయకపోవడంతో ఎప్పుడు పెచ్చులూడి పడతాయోనని విద్యార్థులు,ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలో బాత్‌రూంలు కూడా వాడకంలో లేవు. విద్యార్థులు మలమూత్ర విసర్జన చేయాలంటే బయటకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. వంటగది కూడా సక్రమంగా లేకపోవడంతో వంట ఏజెన్సీ వారు వంట చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న పాఠశాల నాడు-నేడు కింద సెలెక్ట్ అయినా ఆ పాఠశాలను పట్టించుకునేనాథుడే కరువయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పాఠశాల సిబ్బంది కూడా స్థానిక ఎమ్మెల్యేను కూడా కలిసి సమస్య విన్నవించినా సమస్యకు పరిష్కారం దొరకలేదు. పాఠశాలకు సిమెంటు,ఇసుక,ఇనుము కొంత మెటీరియల్ కూడా వచ్చింది దీనిని ఇతర పాఠశాలకు తీసుకెళ్లారు. ఆ పాఠశాలలో చదివే విద్యార్థులకు తాగునీరు కూడ లేదు. నాడు-నేడు కింద సెలెక్ట్ అయినా పాఠశాల పనులు జరుగకపోవడంతో ఈ పాఠశాలలో పనులకు మోక్షమెప్పుడోనని విద్యార్థులు తల్లిదండ్రులు వేచి చూస్తున్నారు.

## రైతురక్షణ పాదయాత్రలు జయప్రదం చేయండి

**దేవనకొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త :** ఈ నెల 16నుండి 20వ తేదీ వరకు చేపట్టబోయే రైతురక్షణ కాలినడక పాదయాత్రలు జయప్రదం చేయాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు,రైతుసంఘం మండల సీనియర్ నాయకులు వై కండప్పలు పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ,రైతుసంఘం ఆద్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం నెట్టేకల్ ఆద్వర్యంలో మండల కేంద్రమైన దేవనకొండ నందు రైతు రక్షణ కాలినడక పాదయాత్ర కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, వ్యవసాయ రంగానికి మంచి భవిష్యత్తు ఉండాలంటే రైతుకు రక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వం,వ్యవసాయాధికారులు జిల్లాలో పంటలు బాగా పండాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసుకున్న పంటలు అధిక వర్షాల కారణంగా లక్షల ఎకరాల్లో నష్టం జరిగి పంట చేతికి రాలేదన్నారు. అలాగే నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎకరాకు రూ.లక్ష దాక నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికవర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని,బ్యాంకుల్లో రైతులు తీసుకున్న అప్పులను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 16నుండి 20వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సీనియర్ నాయకులు ప్రసాద్,పట్టణ సహాయ కార్యదర్శులు రాజశేఖర్,కృష్ణ,ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు,మహేష్,వీరేష్,భాస్కర్,నాగేంద్ర,రంగస్వామి,కిష్టన్న, రంగయ్య,రాముడు,మాభాష,రైతులు పాల్గొన్నారు.

## కళాకారుల హక్కుల కోసం అందరు ఐక్యంగా ఉద్యమిద్దాం

**దేవనకొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త :** రాయలసీమకే తలమానికంగా ఉన్న కళారూపాలు,వాటిని పోషిస్తున్న కళాకారులను రక్షించుకోవడం కోసం అందరం ఐక్యంగా పోరాటం చేయాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ(ఆర్‌సిసి) రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రకాష్,సుధాకర్‌లు అన్నారు. నేడు దేవనకొండ మండల కేంద్రంలో ఆర్‌సిసి అనుబంధమైన రాయలసీమ కళావేదిక ఆద్వర్యంలో కళాకారుల స్థితిగతులు-మన కర్తవ్యం అనే అంశంపై అవగాహన సదస్సును మూగితాత కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సదస్సుకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 300మంది కళాకారులు హాజరయ్యారు. మూగితాత కళ్యాణ మండపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం చేరుకుని వినతిపత్రం అందచేశారు. తిరిగి మూగితాత కళ్యాణ మండపం చేరుకుని సదస్సు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిసి నాయకులు మాట్లాడుతూ దేవనకొండ మండలవ్యాప్తంగా సుమారు 6వేల మంది కళాకారులు ఉన్నా వారికి ఇప్పటివరకు గుర్తింపు కార్డులు లేవని,ఇళ్ల స్థలాలు కూడా కేటాయించలేదన్నారు. కళాకారులకు ఫించన్ కూడా అందడం లేదని ఇదంతా కళాకారుల హక్కులను హరించడమేనన్నారు. అందుకే ఇప్పటికైనా ప్రభుత్వం కళాకారుల ఇళ్ల స్థలాలకు దేవనకొండలో 5ఎకరాలలో కళాకారుల కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాకారులు వివిధ నాటకాలలో అంకాలను ప్రదర్శించారు. ఈ సదస్సులో రాయలసీమ కళావేదిక రాష్ట్ర నాయకులు మణిరత్న,శివానంద,రాంచరణ్,పురుషోత్తం తదితరులున్నారు.

## వేదావతి రిజర్వాయర్‌కి మోక్షమెన్నడు




**ఆలూరు,డిసెంబరు 7,ప్రభాతవార్త :** ఆలూరు ప్రాంత ప్రజలకు సాగు,తాగునీరు అందించేందుకు వేదావతి రిజర్వాయర్ నిర్మాణానికి మోక్షమెన్నడో అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక జ్యోతిబసు భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో వేదావతి,నగరడోన రిజర్వాయర్ల పనులను ప్రారంభించిన ప్రభుత్వం నెలలు గడవక ముందే నిధులు లేక ఆగిపోవడం ప్రభుత్వ,పాలకుల నిర్లక్ష్యమే అన్నారు. వేదావతి రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరారు. ఆలూరు ప్రాంత ప్రజలు,రైతులను ఆదుకునేందుకు త్వరితగతిన రిజర్వాయర్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కెపి నారాయణస్వామి, షాకీర్, ఈరన్న, ఈశ్వర్‌గౌడ్, నాగరాజు,మైనా,గోవర్ధన్ తదితరులున్నారు.

## గ్రంధాలయ నూతన నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

**చిప్పగిరి,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో నూతన గ్రంధాలయ నిర్మాణానికి అడ్డంకులు తొలగినట్లు గ్రంధాలయ అధికారి అబ్దుల్ రసూల్ తెలిపారు. గతంలో గ్రంధాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన తర్వాత కొన్ని అడ్డంకులు రావడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. బుధవారం రెవెన్యూ అధికారులు గ్రామకంఠంలో చూపిన స్థలమును పంచాయతీ తీర్మాణంచే ఆమోదింపబడిన పత్రమును తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణకు అందచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చదువుకున్న యువతకు గ్రంధాలయంలో మంచి సందేశం ఇచ్చే పుస్తకాలు దొరుకుతాయని,వాటివల్ల ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉందన్నారు. నిర్మాణం త్వరగా పూర్తి చేసేటట్లు కృషి చేయాలని గ్రంధాలయ అధికారికి సూచించారు.



## సంజామల యస్ఐగా బాధ్యతలు చేపట్టిన ప్రతాప్



**కోవెలకుంట్ల,డిశంబరు 7,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల సర్కిల్ పరిదిలోని సంజామల పోలీసు స్టేషన్‌కు యస్ఐగా ప్రతాప్‌ను నియమించడము అయన బుదవారము సాయంత్రమె బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పని చేస్తున్న తిమ్మారెడ్డి గోనుగండ్లకు బదలీ కావడము జరిగింది.అయన స్థానము నంద్యాల మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ప్రతాప్‌ను నియమించడము ఈయన బుదవారము సంజామల్ యస్ఐ బాద్యతలు చేపట్టారు. సిఐ నారాయణరెడ్డిని కలిశారు.

## వార్తకు స్పందన - స్పందించిన విద్యుత్ అధికారులు



బిల్లులను తనిఖీ చేస్తున్న విద్యుత్ ఏఈ రామసుబ్రహ్మణ్యం

**దొర్నిపాడు,డిసెంబర్7,ప్రభాతవార్త:** ఎట్టకేలకు ఏఈ ఆదేశాలకు మేరకు స్పందించిన విద్యుత్ సిబ్బంది సోమవారం రోజున వార్త పత్రికలో ప్రచురితమైన విద్యుత్ చౌర్యం అనే శీర్షికన వెలువడిన విషయం పాఠకులకు విదితమే.కాగా ఎట్టకేలకు విద్యుత్ ఏఈ రామసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండల పరిధిలో గ్రామాలలో ఉన్న చల్లని పానీయాల షాపులను అంతేకాకుండా మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయడం జరిగిందని తనిఖీలో భాగంగా అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్నారని అనుమానస్పదంగా గుర్తించడం జరిగిందని నేటి నుండి బీ అలర్ట్‌గా ఉంటూ ఎక్కడ కూడా అక్రమ విద్యుత్ వినియోగం జరగకుండా అసిస్టెంట్ ఇంజనీర్ రామసుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని లైన్‌మెన్ నాగన్న,అసిస్టెంట్ లైన్‌మెన్ నాగయ్య అలాగే జేఎల్ఎంలు కూడా పాల్గొని అక్రమ విద్యుత్ వినియోగదారుల షాపులను తనిఖీ చేసినట్లు వారు తెలిపారు.

## యోగా అభివృద్ధికి సహకారం అందిస్తా

-రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ ఎండి డా.ఎన్ ప్రభాకర్‌రెడ్డి



**కర్నూలు క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా యోగ అభివృద్ధికి నిరంతరం రాష్ట్ర క్రీడాశాఖ నుండి సహాయ సహకారాలు అందజేస్తామని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు డా.ఎన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా నగరంలోని అవుట్‌డోర్ స్టేడియం నందు రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్‌శెట్టి నేతృతత్వంలో యోగాభివృద్ధికి సహకరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎండి మాట్లాడుతూ త్వరలో క్రీడాశాఖ అధ్వర్యంలో యోగ శాప్ లీగ్‌తో పాటుయోగ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం అవినాష్‌శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర క్రీడాశాఖ అధ్వర్యంలో ఈఎంఆర్ఎస్ జాతీయస్థాయి పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కు ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కు



**చిప్పగిరి,డిసెంబరు 7,ప్రభా తవార్త :** ఓటు హక్కు ప్రతి పౌరు డికి ప్రాథమిక హక్కు అని తహాశీల్దార్ లక్ష్మీనారాయణ అన్నా రు. బుధవారం స్థానిక కార్యాలయంలో విలేకర్ల సమా వేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 18సం॥లు నిండిన యువతీ,యువకులు తమ గ్రామ సచివాలయానికి వెళ్లి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. బిఎల్ఓలు,సచివాలయ అధికారులు, గ్రామ వాలంటరీలు ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు కలిగి ఉండటం యువత యొక్క ప్రాథమిక హక్కు అని తెలుసుకోవాలన్నారు. గతంలో ఓటరు కార్డు ఉన్న వారు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కూడా అధికారులను సంప్రదించాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి పాల్గొన్నారు.

## మల్యాల ఎత్తిపోతల పథకం నుండి నీరువిడుల

**పగిడ్యాల, డిశంబరు 7, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లోపి వివిధ గ్రామాలలో రబిసీజన్‌లో సాగుచేసిన పంటపొలాలకు సాగునీరు అందించేందుకుగాను బుధవారం మల్యాల ఎత్తిపోతల పథకం పేసు -2 నుంచి నీరు విడుదల చేశారు. మల్యాల ఎత్తిపోతల పథకం పరిధిలో మూడు చోట్ల పైపులు పగిలిపోవడంతో నీటిసరఫరా నిలిచిపోయింది. దీంతో రైతు సంఘం అధ్వర్యంలో పగిలిన పైపులను తొలగించి కొత్త పైపులను ఏర్పాటు చేసి రైతు సంఘం చైర్మన్ పల్లె సత్యనారాయణరెడ్డి నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## వారానికి రెండు పర్యాయాలు

# గుడ్డు పంపినీపై కలెక్టరు అగ్రహం

-స్కూలు బ్యాగులు నాశిరకము - నాడు నేడు పనులను కమిటినే చేయాలి

- ఉపాద్యాయుడుగా మారిన కలెక్టరు

**కోవెలకుంట్ల,డివంబరు 7,ప్రభాతవార్త :** మద్యహ్నా బోజనము ఏర్పాటులో వారానికి రెండు పర్యాయాలు కోడిగ్రుడ్డు పంపినీపై అగ్రహించి నాల్గు సార్లు అందించాలన్నారు. బుదవారము కోవెలకుంట్ల పట్టణంలోని ఉర్దూ పాఠశాల్లో ఏర్పాట్లు చేస్తు మద హ్నా బోజన పథకము పంపినీ జిల్లా కలెక్టరు మనజీరుజిలానీ అకస్మికంగా తనీకీ చేశారు. ఈసందర్బముగా ఏజెన్సీ తయారు చేసిన బోజనాలను అయన చెక్ చేశారు అనంతరము కోడి గ్రుడ్డు వారములో ఎన్ని సార్లు ఇస్తున్నారని ప్రశ్నించారు.దీనితో రెండు సార్లు అంటు హెచ్‌యం చెప్పడము కలెక్టరు అగ్రహించారు.దీనితో పక్కలో ఉన్నవ యంఈఓ తిమ్మారెడ్డిని ప్రశించగా కాదు నాల్గు సార్లు అన్నారు.దీనితో కలెక్టరు కోపమతో నిజం చెప్పండి అంటు ప్రశ్నించగా ఇద్దరు సనుగుకున్నారు.దీనితో ఇలా చెయ్యడము తప్పు వారానికి నాల్గు సార్లు కోడిగ్రుడ్డు అందించాలని చెప్పారు. అనంతరము నాడు నేడు పనుసల్లో బాగంగా అక్కడ చేస్తున్న పాఠశాల అదనము గదులను పరిశీలించారు. ఇక్కడ కమిటినే పనులు చేస్తున్నారా అలేక కాంట్రాక్టరా అంటు ప్రశ్నించారు.దీనితో ఎఈ మదు సమాదానము ఇస్తు కమిటినే అని చెప్పారు. పనుల్లో నాణ్యత ఖచ్చితంగా పాటించాలని చెప్పారు.అనంతరము 8వ తరగతి గదిలోకి వెళ్లి పిల్లలను పలు ప్రశ్నలు అడిగారు.అలాగే ప్రభుత్వం అందించిన బ్యాగులు ఉన్నాయా అంటు ప్రశ్నించగా చిరిగి పోయిన బ్యాగులు చూపించడము నాశిరకము ప ంపినీ చేశారా అన్నారు.అనంతరము నోటు పుస్తకాలను చూపాలని కోరారు.అలాగే 9వ తరగతి గదిలోకి వెళ్లి అక్కడ కూడా విద్యార్థీలను లెక్కల గురించి అడిగారు.అనంతరము 5 నిమిషాల పాటు ఉపాద్యాయుడి కలెక్టరు మారి బోర్డు మీద లెక్కలు వ్రాసి చూపించారు.అనంతరము అంగన్వాడీ సెంటరుకు వెల్లిలని కోరగా ఈసమయంలో పిల్లలు ఉండని చెప్పాడము వెనుదిరిగారు.



ఉర్దూ పాఠశాల్లో విద్యార్థుల బ్యాగును చెక్ చేస్తున్న కలెక్టరు

# టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీడీపీ నుండి వైసీపీలోకి చేరిన నాయకులు

**బనగానపల్లె,డిసెంబర్7,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం పాతపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కందనూలు మహేష్,కందనూలు బాబులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతుండడంతో వారు వైసీపీ ప్రభుత్వానికి ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బెడదల శివశంకర్‌రెడ్డి,ఎంపిటిసి బెడదల రామేశ్వరరెడ్డి,బెడదల సత్యంరెడ్డి,బెడదల శ్రీనివాసరెడ్డి,దొర్నిపాడు వెంకటేశ్వర్లు,హోటల్ సుబ్బారెడ్డి,మూల రంగస్వామి గౌడ్,మూల చిన్నస్వామిగౌడ్,మూల గోపాల్ గౌడ్,పైపుల రామచంద్రారెడ్డి,గడ్డం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ



**పత్తికొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుచ్చకాయలమాడ గ్రామంలో ఉన్న కాలానుగుణ వసతి గృహాన్ని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త (ఎస్ఎస్‌పిఓ) కె వేణుగోపాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి నిమిత్తం బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లలను వెంట తీసుకెళ్లకుండ ప్రభుత్వం విద్యార్థుల చదువు కొనసాగింటకు తొలివిడతలో 27వసతి గృహాలను మంజూరు చేసిందన్నారు. వీటి నిర్వహణ కొరకు స్థానికంగా ఉండే స్వయం సహాయక మహిళా బృందాలు అప్పగించారన్నారు. వసతి గృహాల నిర్వహణ ఎలా జరుగుతుంది అని తెలుసుకొనుట కొరకు,వాటి పర్యవేక్షణలో భాగంగా ఆకస్మికంగా పుచ్చకాయలమాడలో ఏర్పాటు చేసిన 2 కాలానుగుణ వసతి గృహాలను పాఠశాలల సమన్వయకర్త విజయప్రసాద్‌తో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులతో పాటు ఉదయం అల్పాహారం తిని సంతృప్తి వ్యక్తం చేశారు. వారికి తగిన సూచనలు,సలహాలు ఇస్తూ వారు సూచించిన విధంగా విద్యార్థులకు అన్ని సదుపాయాలు కలుగచేయాలని ఆదేశించారు. అలాగే మండల విద్యాధికారికి తగిన సూచనలు ఇస్తూ కాలానుగుణ వసతి గృహాన్ని వారంలో 2పర్యాయాలు పరిశీలించాలని,తగిన సూచనలివ్వాలని,ఆ నివేదికలు పంపాలని ఆదేశించారు.

# జయహో బిసి జరుపుకోవడానికి వైసీపీకి సిగ్గులేదా?

- బిసిలను వెన్నుపోటు పొడిచిన పార్టీ వైసీపీ

- టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి

**నంద్యాల, డిసెంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసిలకు ఒక కీర్తికిరిటాలు తెచ్చిన పార్టీ టిడిపి పార్టీ అని వారి అభివృద్ధిని కాంక్షిస్తు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుదే నని రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గోవిందనాయుదు, బిసిసెల్ సాధికారిక కన్వీనర్ నాగేశ్వర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. రాష్ట్ర టిడిపి పార్టీ అదేశాల మేరకు నంద్యాల పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు, ప్రజావైద్యశాల మల్లిఖార్జున అధ్వర్యంలో బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. రాష్ట్రంలో 56 కార్పొరేషన్లు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించారని వాటికి నిధులు లేవు, విధులు లేవు, నిస్తేతంగా వున్న ఈకార్పొరేషన్లు పేపర్ ప్రకటనలకే తప్పా ఏమాత్రం బిసిలకు ఉపయోగపడలేదని వారు అరోపించారు. విజయవాడలో నేడు జరిగిన జయహో బిసి కార్యక్రమాన్ని వైసీపీ పార్టీ జరుపుకోవడం సిగ్గుగా లేదంటూ ప్రశ్నించారు. బిసిలకు వెన్నుపోటు పొడిచిన వైసీపీ పార్టీ బిసిల ఓట్లు అడిగే హక్కులేదని వారు పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వంలో బిసిలకు అదరణ వంటి పథకాలతో సబ్‌ప్లాన్ నిధులతో, పెళ్లికానుక పథకాలను అమలుచేసి బిసిల వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని బిసిలంతా కలిసి తరిమికొట్టె రోజు దగ్గర వుందని బిసి అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ బ్యాక్‌బోన్ క్యాస్ట్‌గా మార్చిన ఘనత టిడిపిదే అని బిసిలకు అండ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయంలో అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణాచారి, బిసిసెల్ కార్యదర్శి ఉప్పరి సురేష్, నగర సాధికారిక కన్వీనర్ నడిపి భూషన్న, ప్రధాన కార్యదర్శి పిల్ల వెంకటేశ్వర్లు, తెలుగుయువత జిల్లాప్రధాన కార్యదర్శి ఎర్రమల నాయుడు, డోన్ నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు వడ్డె వెంకటసుబ్బయ్య, నంద్యాల మున్సిపల్ 26,29,13,27 వార్డు ఇన్‌చార్జీలు మంజుల సుబ్బరాయుడు, చిలకల సుబ్బరాయుడు, దస్తగిరి, బాలనాయుడుతో పాటు బనగానపల్లె మండల కన్వీనర్ మంజుల జనార్ధన్ అబ్బిరెడ్డిపల్లె గోవిందు, టిడిపి నాయకులు పాల్గన్నారు.



వినతిపత్రం ఇస్తున్న బిసి రాష్ట్ర నాయకులు

## ఊరూరా.. ఇదేం ఖర్మాకు జనం టీడీపీకి బాసట



**కోడుమూరు, డిసెంబర్ 7 , ( ప్రభాతవార్త ) :** మండలంలోని ఆయా గ్రామాలలో తెలుగు దేశం పార్టీ నిర్వహిస్తున్న ఊరూరా.. ఇదేం ఖర్మా... కార్యక్రమాలకు జనం బాసటగా నిలుస్తున్నారు. బుధవారం మండలంలోని అమడగుంట్ల గ్రామంలో నిర్వహించిన ఇదేం ఖర్మా కార్యమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గ్రామంలో ఇంటింటికి వెళ్లిన టీడీపీ శ్రేణులు ప్రజలకు మూడున్నర ఏళ్లలో వైకాపా ప్రభుత్వం విఫలం చెందిన పథకాల గురించి, సాధించని అభివృద్ధితో పాటు తదితర వాటి గురించి వివరిస్తున్నారు. అమడగుంట్ల గ్రామంలో మూడున్నర ఏళ్ల పాటు తమ గ్రామంలో వైకాపా నాయకుల కదలికలు లేవని, ఆ పార్టీ నిర్వహిస్తున్న గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం వల్ల కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అమడగుంట్లకు ఏమి సాధించారని జనం ప్రశ్నిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతున్న టీడీపీ నాయకులకు ప్రజల నుంచి ఫిర్యాదులు, సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బోయ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు రాజు,మాదన్న,అనంతులు,పింజరి బడేసాహెబ్,మనోహర్,వీరన్న,బోయ గిడ్డయ్యలు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామాలలో కూడా టీడీపీ శ్రేణులు ఇంటింటికి ఇదేం ఖర్మా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కోడుమూరు పట్టణంలో స్థానిక టీడీపీ నాయకులు ఇ.రవీంద్ర,లక్ష్మయ్యశెట్టిలు ఇంటింటికి వెళ్తూ పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ ప్రతి వ్యాపారస్థులను కలుస్తూ వైకాపా వైఫల్యాలను వివరిస్తున్నారు.

## వైఎస్సార్‌సీపీ పాలనలో యువతకు ఉద్యోగాలు,ఉపాధి హుష్‌కాకి - టీడీపీ నాయకులు



**బేతంచెర్ల,డిసెంబర్7,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలన మొదలైన నాటి నుండి యువతకు ఉద్యోగాలు,ఉపాధి హుష్‌కాకిగా మారాయని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సన్వయకర్త ఉన్నం చంద్రశేఖర్,బేతంచెర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,వాణిజ్య విభాగ అధ్యక్షులు బీమారెడ్డిలు అన్నారు.పట్టణంలోని 17వ వార్డు నందు టీడీపీ నాయకులు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.యువతకు రాష్ట్రంలో ఉద్యోగవకాశాలు కల్పించేందుకు ఉన్న పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలిపెట్టి పోవడంతో ఉద్యోగాలు,ఉపాధి హుష్‌కాకి అయ్యాయని వారన్నారు.అలాగే ప్రతి వస్తువు పై ధరలు అధికమయ్యాయని, మహిళలు,అణగారిన వర్గాల పై దాడులు అధికమయ్యాయని టీడీపీ నాయకులు అన్నారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాక పండిపంటలకు గిట్టుబాటు ధరలేక అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారని వారన్నారు.రాష్ట్రంలోని ప్రజానీకమంతా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికంటూ వైఎస్సార్‌సీపీ పాలన పై నిప్పులు చెరుగుతున్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజలకు భారమైన అంశాల గురించి వారు వివరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామ్మూర్తి,నంద్యాల మధు,బుగ్గానిపల్లె రమేష్,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు మేకల నాగరాజు,రమేష్‌రెడ్డి,మలిపెద్ది నాగేశ్వరరెడ్డి,కానాల అంజి,గూటం శివ,జగదీష్,జనార్దన్,సెటిల్‌మెంట్ శెట్టి,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు



**ప్యాపిలి డిసెంబరు7(ప్రభాతవార్త):** మధ్యాహ్న భోజనం నాణ్యతలో అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని విద్యాకమిటి చైర్మన్ రాధా, వైస్ చైర్మన్ కౌసర్‌లు హెచ్చరించారు. ప్యాపిలిలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థీనీలకు వడ్డిస్తున్న మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థీనీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. విద్యార్థీనీలకు వడ్డించే ఆహారంలో ఎటువంటి లోపం లేకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అండగా నిలిచి మంచి చదువును అందించానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నదని తెలిపారు. విద్యార్థీనీలకు నాసిరకం భోజనాన్ని వడ్డిస్తే నిర్వాహకులపై పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

**భోజనానికి ముందుగానే వస్తున్న పందులు:** ప్యాపిలిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడి చే సమయానికి విద్యార్థీనీలు రాక ముందే పందులు వచ్చి చేరుతున్నాయి. విద్యార్థీనీల కంటే ముందుగా పందులు రావడం వల్ల భోజనం చేయడానికి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు పందుల గుంపులు, మరోవైపు మురికినీటి కంపు, చెత్తకుప్పలు విద్యార్థీనీల భోజనాలకు అడ్డంకులుగా మారుతున్నాయి. పందుల సంచారం అధికంగా ఉందని చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు పిర్యాదులు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని విద్యార్థీనీలు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పందులను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిటౌన్, డిశంబర్07, ప్రభాతవార్త ;** కౌతాళ: మండలంలోని తోవి క్రాస్ రోడ్డు వద్ద ముగ్గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిళ్లపై కర్ణాటక మద్యం బాక్సులు తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ బుధవారం విలేకరులకు తెలిపారు. మొత్తం ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 30 బాక్సుల్లో (2880 ప్యాకెట్లు) ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ గుర్తించి వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది శ్రీనివాస్, రోహిన్, మునిరంగడు పాల్గొన్నారు.

## కాశినాయన అశిస్సులుంటే అన్ని విజయాలే-కాటసాని



కాశిరెడ్డి నాయన అశ్రమంలో పూజల్లో పాల్గొన్న యంయల్ఎ

**కోవెలకుంట్ల,డిశంబరు 7,ప్రభాతవార్త :** కాశిరెడ్డి నాయన అశిస్సులుంటే అన్ని విజయాలు మన సొంతము అవుతాయని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. కాశిరెడ్డి నాయన 27వ అరాద ఉత్సావాలు కలుగొట్ల గ్రామంలో రాఘంవేంద్ర రూరల్ వేరుహౌస్ అదినేత మదుసూదనరెడ్డి నేతీత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలను యంయల్ఎ కాటసానిరామిరెడ్డి హాజరు కావడము జరిగింది. యంయల్ఎ కాశినాయన సన్నిదికి చేరుకోగనే మదుసూదనరెడ్డి ఘన స్వాగతము పలికారు అనంతరము అయన గర్బగుడిలోకి వెళ్లి కాశిరెడ్డి నాయనకు పూజలు చేశారు.అనంతరము అయన మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన అశిస్సులంటే అన్ని విజయాఇలు కలుగుతాయని చెప్పారు.

## గ్రామాల అభివృద్దే మా ప్రభుత్వ లక్ష్యం

-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

-క్రిష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



**వెల్దుర్తి,డిసెంబర్7,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్దే మా ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని క్రిష్ణాపురం గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీదేవికి గ్రామసర్పంచ్ లక్ష్మీదేవి,వైకాపా నాయకులు మహేశ్వరరెడ్డి,దేవేంద్ర,యల్లస్వామితో పాటు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.ఆమె వారి వెంట గ్రామంలోని గడపగడపకు తిరిగారు.సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు.సంక్షేపథకాల కరపత్రాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ సమస్యలు లేని గ్రామాలుగా చేయడమే జగనన్న ఆశయం అన్నారు.కులమతాలు,పార్టీలకు అతీతంగా ప్రజాసంక్షేమ పథకాలు అందరికి అందించడం జరుగుతుందన్నారు.కరోనా కష్టకాలంలో సైతం నవరత్నాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.వైకాపా ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయన్నారు.వైకాపా ప్రభుత్వం విద్య,వైద్యంకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కోట్లాది రుపాయలు ఖర్చు చేస్తుదన్నారు.గ్రామసచివాలయాల వ్యవస్థతో పథకాలన్నీ వాలంటరీల ద్వార ప్రజల ఇంటి ముంగిటకే వస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,గ్రామసర్పంచ్ లక్ష్మీదేవి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,తహశీల్దార్ రాజేశ్వరి,ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఏఓ అక్బర్‌బాష,పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి,ఏపిఓ రాజునాయక్,గ్రామ నాయకులు మహేశ్వరరెడ్డి,దేవేంద్ర,యల్లస్వామి, జి.యస్.ఆరిఫ్, సచివాలయం,వెలుగుసిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం



**హోలహర్వి,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మండల పరిధి లోని అర్ధగిరి గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటం వన్నారు వలి అక్రమ మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపా రు. నింధితుడి వద్ద నుండి కర్ణాటక నుండి ఏపి 22ఎం 0894బైక్‌లో 288 టెట్రా ప్యాకెట్లు ఒరిజినల్ చాయిస్ విస్కీ 90ఎంఎల్ మరియు 20టెట్రా ప్యాకెట్లు ఓల్డ్ టవీర్న్ విస్కీ 180ఎంఎల్,5బాటిల్స్ ఓల్డ్ టావిర్న్ విస్కీ 375ఎంఎల్,3బాటిళ్లు 8పిఎం రేర్ బ్లెండ్ ఆఫ్ ఇండియన్ విస్కీ 750ఎం ఎల్,ఒక బజాజ్ డిస్కవర్ రిజిస్ట్రేషన్‌ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

- బైక్ సీజ్,వ్యక్తిపై కేసు నమోదు



**మంత్రాలయం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం చెక్‌పోస్ట్ వద్ద అక్రమ కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాం నాయుడు బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కోసిగి మండలం దొడ్డిబెళగల్ గ్రామానికి చెందిన మొలగవల్లి అనిల్‌కుమార్ అనే వ్యక్తి కర్ణాటక నుండి మాధవరం చెక్‌పోస్ట్ మీదుగా బైక్‌పై మద్యాన్ని తీసుకువస్తుండగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఈ వ్యక్తివద్ద నుండి 9 బాక్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ బాక్సుల్లో సుమారు 864 టెట్రా పాకెట్ల మద్యాన్ని పట్టుకున్నట్లుచెప్పారు.ఈ మద్యంతో పాటు బైక్ సీజ్‌చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.వీరివెంట ఎస్ఐలు సోమశేఖర్,చంద్రమోహన్,దత్తాత్రేయ,హెడ్ కానిస్టేబుల్ రబ్బానీ,గోపాల్, సంజీవ,లింగప్రసాద్,ప్రకాష్,చంద్రన్న తదితరులు ఉన్నారు.

## బిసి సబ్‌ప్లాన్ నిధులను బిసిల పురోభివృద్ధి కోసం తిరిగి ఇవ్వాలి

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర జనాభాలో 50శాతానికి పైగా ఉన్న బిసి వెనకబడిన తరగతుల గత మూడున్నర సంవత్సరాల నుంచి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బిసిల అభివృద్ధి పురోభివృద్ధి మృగ్యమైపోయింది. బిసిలు హక్కుగా పొందల్సిన సబ్ ప్లాన్‌నుంచి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు దగాకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా అర్థిక సామాజిక రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఒక్కరూపాయి కూడ ఖర్చుచేయలేదు. పైగా కార్పొరేషన్ సబ్‌ప్లాన్ నిదులను మల్లించి బిసిలకు అన్యాయం చేశారన్నారు. విద్య, ఉద్యోగ ఉపాధిరంగాల్లో తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారు. బిసి సబ్‌ప్లాన్‌నిదులను బిసిల పురోగాభివృద్ధి కోసం తిరిగి ఇవ్వాలని, అదరణ పథకాన్ని పున:రుద్దరించాలని, జనాభా దమాషా ప్రకారం 56 బిసి కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చుచేయాలి, ప్రభుత్వ సలహాదారులు, వైస్‌చాన్సలర్లలో 34 శాతం బిసిలకు ఇవ్వాలనా న్నరు. సమావేశంలో తిరుపాల్‌బాబు, టిడిపి బిసి ఉపాధ్యక్షులు బిపి జయరావు, సత్రం రామకృష్ణుడు, బి రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

